

ఆలయ అభివృద్ధికి సహకరించాలి

వివరాలు 11లో..

ఈనాడు
జనగామ
బుధవారం 16 ఆగస్టు 2017 16 పేజీలు

ప్రగతి పథంలో పయనం!

☛ అభివృద్ధిలో దూసుకెళ్తున్న జిల్లా

☛ స్వాతంత్ర్య వేడుకల్లో శాసనమండలి విప్ వెంకటేశ్వర్లు



వేడుకల్లో ప్రసంగిస్తున్న విప్ వెంకటేశ్వర్లు

జనగామ టౌన్, న్యూస్‌టుడే

జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. శాసనమండలి విప్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేసి, స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రసంగ పాఠం ఆయన మాటల్లోనే..

విత్తనబంతుల తయారీ

జిల్లా అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. హరితహారంలో భాగంగా ఈ ఏడాది 85 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్ణయించాం. ఎక్కడా లేని విధంగా విత్తనబంతులు తయారీ చేసి కొండలు, గుట్టల్లో వేశాం. 1.50 కోట్ల విత్తన బంతులను తయారు చేసి రికార్డు సృష్టించాం. మిషన్ కాకతీయ పథకంలో భాగంగా మొదటి దశ కింద రూ. 61.51 కోట్ల వ్యయంతో 153 చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టాం. రెండో దశలో రూ.60.15 కోట్లు, మూడో దశలో రూ. 36.56 కోట్లు కేటాయించాం.

110 చెరువుల్లోకి గోదావరి జలాలు

దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా 110 చెరువులను గోదావరి నీటితో నింపాం. 10.78 టీఎంసీల సామర్థ్యంతో లింగంపల్లి రిజర్వాయర్‌ను నిర్మించడానికి గాను 4,200 ఎకరాల భూమిని సేకరిస్తున్నాం. 628 ఆవాసాలకు నీటిని అందించడానికి గాను 22 బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు పూర్తి చేశాం. డిసెంబరు లోగా తాగునీటిని అందిస్తాం. 31986 సాదాబైనామాలను క్రమబద్ధీకరించి రైతులకు పట్టా పుస్తకాలు అందించాం.

రైతుల సంక్షేమమే ధ్యేయంగా..

జిల్లాలో 1,13,587 మంది రైతుల వివరాలు సేకరించాం. ఫసల్ బీమా యోజన కింద 44 వేల మందికి బీమా కల్పించాం. 3800 మంది రైతులకు రూ.83 కోట్ల పంట రుణాలను అందించాం. వ్యవసాయ రంగానికి 9 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నాం. త్వరలో 24 గంటలు ఇస్తాం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించేందుకు (మిగతా 2లో)



జెండాకు వందనం చేస్తున్న విప్ వెంకటేశ్వర్లు, కలెక్టర్ శ్రీదేవసేన, ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి, తదితరులు



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కొన్నా.. కోసినా కన్నీరే..!



పాతబీటుబజార్‌లో సందడిలేని ఉల్లిగడ్డ దుకాణాలు

7లో..



వేగం పెంచకపోతే వెనక్కే!

☛ పీవోహెచ్ నిర్మాణంలో అనాసక్తత ప్రదర్శిస్తున్న రైల్వే శాఖ

☛ రాష్ట్ర ప్రభుత్వంతో కుదరని సమన్వయం

☛ పరిష్కారం కాని భూ వివాదాలు

కాజీపేట న్యూస్‌టుడే

వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేటలోని అయోధ్యపురం వద్ద రైల్వే శాఖ నిర్మించతల పెట్టిన పీరియాడికల్ ఓవర్ హాలింగ్ పరిశ్రమపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి.. రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం కొరవడుతుండడంతో ఒక అడుగు ముందుకు పడితే రెండు అడుగులు వెనక్కి పడుతున్నాయి.. పీవీ నరసింహారావు ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో కోచ్ ఫ్యాక్టరీ వచ్చినట్టే వచ్చి పంజాబ్‌కు తరలిపోయింది.. 2010లో వ్యాగన్ వర్క్‌షాపు మంజూరైంది.. భూమి ఇవ్వకపోవడంతో రైల్వే శాఖ ఆ ఆలోచనను విరమించుకుంది.. .2016లో పీవోహెచ్ యూనిట్ ఏర్పాటుకు ముందుకొచ్చింది... మళ్లీ భూ సమస్య ఎదురవుతుండడంతో కథ మొదటికొచ్చింది.. సర్కారు స్పందించక పోతే ఇదీ చేజారే అవకాశం ఉంది.

దేవాదాయ భూములు కావడంతో..

దేవాదాయ శాఖ తన భూములను రాష్ట్ర ప్రభుత్వానికి గానీ ఇతరులకు గానీ ఇవ్వాలంటే ముందుగా హైకోర్టు అనుమతి తీసుకోవాలి. మార్కెట్ ధర ప్రకారం విక్రయించాలి. అయోధ్యపురంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయానికి 250 ఎకరాల భూమి ఉంది. ఇందులో నుంచి వ్యాగన్ వర్క్‌షాపు ఏర్పాటుకు 100 ఎకరాలను ఇవ్వాలని దేవాదాయ శాఖను.. రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దీనిపై 2012లో ఉన్నత న్యాయ స్థానానికి వెళ్లగా..2013లో అనుమతి వచ్చింది. వీటికి ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. భూ సేకరణలో కొన్ని వివాదాలు రావడంతో మిగతా 2లో...

ప్రశంసా పత్రాలు అందుకున్న ఉత్తములు 3లో..

వైద్యం వికటించిందని ఆసుపత్రి ముందు ఆందోళన 15లో..

వేగం పెంచకపోతే వెనక్కే!



అయోధ్యపురం వద్ద దేవాదాయ శాఖకు సంబంధించిన భూములు

(మొదటిపేజీ తరువాయి)

ఆ ప్రక్రియ ఆగిపోయింది. 2015 వరకు వివాదం కొనసాగింది. రైల్వే శాఖ వెనక్కి వెళ్లింది. 2016లో వచ్చి తమకు 160 ఎకరాల భూమిని సేకరించి ఇస్తే వ్యాగన్‌లను సంవత్సరానికి ఒక సారి సర్వీసింగ్ చేసే పీరియాడికల్ ఓవర్ హాలింగ్ వర్క్‌షాపు ఏర్పాటు చేస్తామని చెప్పింది. రైల్వే శాఖ అధికారులు అప్పటి కలెక్టర్ వాకాటి కరుణను కలిసి తమ ప్రతిపాదనను తెలియజేశారు. ప్రభుత్వం 136 ఎకరాలను సేకరించింది. 24 ఎకరాల భూమిలో కొన్ని వివాదాలు తలెత్తడంతో రైల్వే శాఖ ముందుకు రావడం లేదు.

రైతులు, సర్వే నెంబర్ల సమస్య: ఆలయానికి సంబంధించిన భూముల్లో ఇప్పటి వరకు కొందరు రైతులు పంటలు పండించుకుంటున్నారు. తమకు నష్ట పరిహారం లేదా ఉద్యోగం కల్పించాలని కోరుతూ వారు ఆందోళనకు దిగుతున్నారు. దీని తోడు కొన్ని సర్వే నెంబర్ల సమస్య తలెత్తడంతో భూ సేకరణ రాష్ట్ర ప్రభుత్వానికి కష్టం అవుతోంది. జిల్లా అధికారులు దీనిపై దృష్టి పెట్టారు. పరిష్కారానికి కొంత సమయం పడుతుంది. రైల్వేశాఖ ఇప్పటికే పరిశ్రమ నిర్మాణ పనులను రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌వీఎన్ఎల్)కు అప్పగించింది. ఈ సంస్థ రైల్వే సంబంధిత పరిశ్రమల టెండర్ ప్రక్రియ, నిర్మాణం తదితర అంశాలను చూస్తుంది. గత నెలలో రూ.265 కోట్లతో టెండర్ల ప్రక్రియ జరపాలని అంతా సిద్ధం చేసుకుంది. భూ వివాదం పరిష్కారం కాకపోవడంతో వెనకడుగు వేసింది.

స్పందించకపోతే...: భూ వివాదాలను పరిష్కరించి అప్పగించక పోతే పరిశ్రమ వెనక్కి వెళ్లే అవకాశం ఉంది. ఇది అంత త్వరగా అయ్యే పని కాదని స్థానిక అధికారులు అంటున్నారు. వరంగల్‌లో ఇంత వరకు పెద్ద పరిశ్రమ లేదు. వచ్చిన దాన్ని పోగొట్టుకొనే కన్నా.. సమస్యను పరిష్కరించడానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి పనులను వేగవంతం చేస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

నేడు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాక

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాలు బుధవారం వరంగల్ అర్బన్ జిల్లాకు వస్తున్నారు. జిల్లాలో ఎక్సైజ్ ద్వారా చేపట్టిన గుడుంబా నియంత్రణపై తీసుకున్న చర్యలు, గంజాయి తదితర అంశాలపై ఎక్సైజ్ అధికారులతో అర్బన్ కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. ఎక్సైజ్ అధికారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఉదయం అధికారులతో సమావేశం నిర్వహించిన తర్వాత మీడియా సమావేశం ఉంటుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

ఆలయాల్లో ఏం జరుగుతోంది.?

- ప్రయివేటు వ్యక్తుల ద్వారా మంత్రి, కమిషనర్ ఆరా
- 'ఈనాడు' కథనాలతో కదిలిన యంత్రాంగం
- నగరానికి వచ్చిన దేవాదాయ మంత్రి పీఎస్



ఈనాడు కథనానికి స్పందన

రామన్నపేట, న్యూస్‌టుడే: వరంగల్ అవిభక్త జిల్లాలోని దేవాలయాల్లో ఏం జరుగుతుంది?, ఆడిటర్ లక్ష్మీనారాయణ గుర్తించిన అభ్యంతరాలేమిటి, వాటిని సరిదిద్దేందుకు ఆలయాల కార్య నిర్వహణ అధికారులు, ఉద్యోగులు ఎంత వరకు స్పందించారు, ఏమేం చర్యలు చేపట్టారు, అసలు వాస్తవాలు ఏమిటని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనరు శివశంకర్ ప్రైవేటు వ్యక్తుల ద్వారా సమగ్ర సమాచారం సేకరిస్తున్నారు. దీంతో పాటు పాలకుర్తి దేవాలయంలో పులిహోర ప్రసాదం అంశం వివాదంగా మారింది. దీనిపై జనగామ కలెక్టర్ దేవసేన సీరియస్ అయ్యారు. నేరుగా దేవాదాయ శాఖ కమిషనర్ శివశంకర్ దృష్టికి ఆమె తీసుకెళ్లారు. ఇందులో భాగంగానే సోమవారం రాత్రి పాలకుర్తి ఈవో సదానందంపై వేటు పడింది. ఇతని స్థానంలో ఆదిలాబాద్ జిల్లా గూడెంగుట్ట దేవాలయం మేనేజర్‌కు గ్రేడ్-2కు ఈవోగా పదోన్నతి కల్పించి పాలకుర్తి సోమేశ్వరస్వామి ఆలయానికి ఈవోగా పంపించారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు బుధవారం అధికారికంగా వెలువడుతాయని తెలిసింది. శని, ఆదివారాలతో పాటు కృష్ణాష్టమి, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వరసగా నాలుగు రోజుల పాటు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులొచ్చాయి. ఈ కారణంగా మరి కొందరు అక్రమార్కులపై వేటు వేయడంలో జాప్యం చోటు చేసుకుంది. బుధవారం మరికొందరిపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

ఆడిటర్ నివేదికతో చర్యలు..

ఆడిటర్ లక్ష్మీనారాయణ సమర్పించిన నివేదిక ఆధారంగా కొన్ని దేవాలయాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులపై వేటు వేసే అవకాశాలున్నాయని తెలిసింది. మరోవైపు మంగళవారం దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి రాజేశ్ వరంగల్ మహా నగరానికి వచ్చారు. శ్రీభద్రకాళి, వెయిస్తంభాల గుడి, ఐనవోలు, రామప్ప దేవాలయాలను ఆయన సందర్శించారు. తన పర్యటన వ్యక్తిగతమని తెలిపినప్పటికి గుట్టుచప్పుడు కాకుండా ఆలయాల్లో జరుగుతున్న అక్రమాలపై ఆయన ఆరా తీసినట్లుగా తెలిసింది. కొంతమంది భక్తులు, తెలంగాణ అర్చక సమాఖ్య సంఘం ప్రతినిధులు గత నాలుగు రోజులుగా 'ఈనాడు' నగర పత్రికలో వచ్చిన కథనాల క్లిప్పింగులను ఆయనకు అందించారు. వెయిస్తంభాల రుద్రేశ్వరుని ఆలయంలో మంత్రి వ్యక్తిగత కార్యదర్శితో అర్చక సమాఖ్య ప్రతినిధులు చాలా సేపు మాట్లాడారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణలో కొనసాగుతున్న కొన్ని దేవస్థానాల్లో అవినీతి, అక్రమాలు పెరిగాయని, రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకనే ఇలాంటివి వెలుగులోకి వచ్చాయని కొందరు భక్తులు ఆయనకు వివరించారు. దేవాలయాల్లో ప్రక్షాళన చర్యలు చేపట్టాలని, అక్రమాలకు పాల్పడే అధికారులపై కఠినంగా వ్యవహరించాలని కోరినట్లుగా తెలిసింది. ఆడిటర్ లక్ష్మీనారాయణ తన పరిశీలనలో గుర్తించిన లోపాలు, అక్రమాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారని వ్యక్తిగత కార్యదర్శి తెలిపినట్లుగా సమాచారం. ఒకవైపు 'ఈనాడు'లో వరుస కథనాలు, ఇంకోవైపు మంత్రి కార్యదర్శి వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో మంగళవారం పర్యటించడం దేవాదాయ శాఖాధికారుల్లో గుబులు పుట్టిస్తోంది. రెండు, మూడు రోజుల్లో ఆడిటర్ గుర్తించిన అక్రమాలపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ నుంచి తాఖీదులు వస్తాయని తెలిసింది.

బ్యాంకు నుంచి నగదు డ్రా చేసిందెవరు?

ఐనవోలు దేవస్థానంలోని వేదపండిట్ గట్టు పురుషోత్తమ్‌శర్మకు సంబంధించిన వేతన బకాయిలను అతని తెలియకుండా బ్యాంకు నుంచి డ్రా చేయడం వివాదాస్పదంగా మారింది. ఈ విషయంలో ఐనవోలు దేవాలయం అధికారులు, సిబ్బంది అడ్డంగా దొరికిపోయారు. వేదపండిట్ వేతన బకాయిల బిల్లును ఎవరు డ్రా చేశారు, వరంగల్ నగరంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు నుంచి ఎందుకు తీశారు, ఎవరు సంతకం చేశారనే విషయాలు ప్రస్తుతం వెలుగులోకి వస్తున్నాయి. ఆలయంలో పనిచేసే ఉద్యోగి డ్రా చేసినట్లుగా తెలిసింది. ఈ విషయాన్నీ ఆడిటర్ లక్ష్మీనారాయణ గుర్తించే వరకు మూడో కంటికి తెలియదు. ఆయన ఆలయంలో రికార్డులను పరిశీలించారు. ఇందులో వేదపండిట్ సంతకాలు, ఇతర వివరాలు సరిగా లేవు. ఇదే విషయంపై ఆడిటర్ నేరుగా వేద పండిట్ పురుషోత్తమ్‌శర్మతో మాట్లాడారు. ఆయన వాగ్మూలాన్ని రికార్డు చేశారు. ఈ వివరాలన్నీ నేరుగా రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్‌కు నివేదించారు. ఆలయాల్లో రాసిన లెక్కల్లో తప్పులు, ఇతర విషయాల్లో అక్రమాలు, వేద పండిట్ వేతన బకాయిలను ఆయనకు తెలియకుండా బ్యాంకు నుంచి డ్రాచేయడాన్ని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నట్లుగా తెలిసింది. దీనిపై శాఖాపరమైన విచారణ చేపట్టే అవకాశాలున్నాయని సమాచారం. ఈ విషయమై ఒకటి, రెండు రోజుల్లో ఓ నిర్ణయం తీసుకుంటారని తెలిసింది.

ప్రగతి పథంలో పయనం!

(మొదటిపేజీ తరువాయి)

గొల్ల, కురుమ కుటుంబాలకు గొర్రెలను ఇస్తున్నాం. మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలను అందిస్తున్నాం.

త్వరలో ఆసుపత్రి ప్రారంభం..

జిల్లా కేంద్రంలో రూ. 16 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎంసీహెచ్ ఆసుపత్రి త్వరలో ప్రారంభం కానుంది. ఆసరా పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, చేనేత, బీడీ, కల్లుగీత కార్మికులకు పింఛన్లు అందజేస్తున్నాం. చేనేత కార్మికుల సంక్షేమం కోసం త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని ఈ నెల 7న ప్రారంభించాం.

1141 రెండు పడక గదుల ఇళ్లు

రూ. 71.88 కోట్లతో 1141 రెండు పడక గదుల ఇళ్లను మంజూరు చేశాం. పదో తరగతి ఫలితాల్లో జిల్లా.. రాష్ట్రంలోనే మూడో స్థానం సాధించడం హర్షణీయం. ఉపాధి హామీ పథకంలో భాగంగా 72,134 కుటుంబాల్లోని 1,22, 902 మందికి ఉపాధి కల్పించాం. జనగామ చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణ ప్రక్రియ టెండర్ దశలో ఉంది. రూ. 40 కోట్లతో పెంబర్తి, పాలకుర్తి, జఫర్‌గఢ్, ఖిలా షాపూర్ ప్రాంతాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్‌కు పనులు చురుగ్గా సాగుతున్నాయి. పెంబర్తిలో హస్తకళల అభివృద్ధికి రూ. 5 కోట్లు కేటాయించాం.

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, కలెక్టర్ శ్రీదేవసేన, జేసీ వనజాదేవి, డీసీపీ వెంకన్న, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ప్రేమలతారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బండ పద్మ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ రైల్వే పింఛను ఉద్యోగుల సంఘం ఆవిర్భావం

రైల్వేస్టేషన్ (శివనగర్), న్యూస్‌టుడే: దక్షిణ మధ్య రైల్వే పింఛను ఉద్యోగుల సంఘం వరంగల్ శాఖ మంగళవారం వరంగల్ రైల్వేస్టేషన్‌లో ఆవిర్భవించింది. వరంగల్ రైల్వేస్టేషన్‌లో మొదటి సారి ఈ సంఘాన్ని ఏర్పాటుచేశారు. సంఘం ఆవిర్భావ సమావేశానికి దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ పింఛను ఉద్యోగుల సంఘం కార్యదర్శి బి. అంజనేయులు, నాయకులు జీఎన్‌రావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి.సుల్తానా, ఉపాధ్యక్షులుగా లక్ష్మీనారాయణ, కార్యదర్శి జి.రాజమౌళిను ఎన్నుకున్నారు. కమిటీ పరిధిలోకి వరంగల్‌తో పాటు చింతల్‌పల్లి, ఎల్గూరు, నెక్కొండ, ఇంటికన్నె, కేసముద్రం, మహబూబాబాద్ వరకు ఉన్న అన్ని రైల్వేస్టేషన్లలోనూ విశ్రాంత రైల్వే ఉద్యోగులు సభ్యులుగా ఉంటారని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. దాదాపు 500 మంది ఇకపై వరంగల్ రైల్వేస్టేషన్‌లోని ఈ కొత్త శాఖ పరిధిలోకి వస్తారని వెల్లడించారు. ఉద్యోగుల సమస్యలు, రాయితీల అమలు కోసం సంఘం తరపున కృషి చేస్తామని డివిజన్ నేతలు తెలిపారు.



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కవి, గాయకుడు జయరాజ్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

నల్లగొండ(కొడిమ్యాల), న్యూస్‌టుడే: నల్లగొండ గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ భవనం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సుభద్ర, లింగయ్య లకు తీవ్రగాయాలైన సంఘటన మంగళవారం మధ్యాహ్నం జరిగింది. ఎస్సై కిరణ్‌కుమార్, స్థానికులు తెలిపిన వివరాలు మేరకు మహబూబాబాద్ జిల్లాకు చెందిన సుభద్ర తన మనవరాలు మిన్ను పుట్టు వెంట్రుకలు తీయడానికి కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో సోమవారం వేములవాడకు చేరుకున్నారు. కార్యక్రమాలు ముగించుకుని మంగళవారం ఉదయం కొండగట్టుకు బయలుదేరి వెళ్తుండగా నల్లగొండ గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ భవనం సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో సుభద్రకు, లింగయ్యకు తీవ్రగాయాలు కాగా ఆటోలో ఉన్న మరో ఇద్దరికి, ఇద్దరు చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో కరీంనగర్‌లోని ఆసుపత్రి తరలించారని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రశంసా పత్రాలను అందుకున్న ఉత్తములు



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా ఆయా శాఖల పరిధిలో ఎంపిక చేసిన ఉద్యోగులకు మంగళవారం పట్టణంలోని ధర్మకంచ మినీస్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో శాసన మండలిలో ప్రభుత్వ విప్ బి. వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, కలెక్టర్ శ్రీదేవసేనలు ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 36 శాఖల పరిధిలో 210 మంది ప్రశంసాపత్రాలు పొందారు.

–న్యూస్‌టుడే జనగామ అర్బన్

మొదటి వరసలో.. బి.పద్మజారమణ, మహ్మద్ తహసీన్, సీహెచ్.మంజుల, ఎం.మాలతి, మేకల జయచంద్రారెడ్డి, ఎ.రవికుమార్, రుక్మిణిదేవి, యాదయ్య, క్రిష్ణయ్య, ఎన్.విజయభాస్కర్, పి.రాజు, బి.తిరుపతి, డి.సుదర్శన్, బి.కతలప్ప, బి.సిద్ధులు

రెండో వరసలో.. ఎ.స్వర్ణలత, జి.సదయ్య, మహ్మద్ యాకుబ్, మహ్మద్ షబ్బీర్ అహ్మద్, ఎస్.స్వామి, కె.భాస్కర్, ఎస్.సుధీర్‌కుమార్, ఎస్.సరిత, ఎస్.శ్రీనివాస్, వి.శ్రీనివాస్‌రెడ్డి, సీహెచ్‌వీఎస్ఎన్ ప్రసాద్, కె.కవిత, ఆర్.అమర్‌నాథ్, బి.రవిప్రసాద్, ఇ.ప్రేమలత, బి.హరిప్రసాద్, మహ్మద్ హఫీజుద్దీన్, వి.ఉమామహేశ్వర్, మహ్మద్ సాధిఖ్, సీహెచ్.పవన్‌రెడ్డి

మూడో వరసలో.. ఎన్.నర్సయ్య, ఎం.సంపత్‌రావు, బి.సుజాత, లెఫ్టినెంట్ కె.సుకుమార్, టి.సుగుణాకర్, జి.కాళహస్తి, ఎల్.మోతీలాల్, బి.మహేశ్, ఎస్.శేషాద్రి, యు.పాపయ్య, ఎన్.గోపాల్‌సింగ్, కొత్తపల్లి సమ్మయ్య, కె.లవకుమార్‌రెడ్డి, మహ్మద్ సలీంపాష, కనకయ్య, కె.కె.రాజు **(కుడి నుంచి ఎడమకు..)**

సంబరంగా జెండా పండుగ

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా మంగళవారం వాడవాడలా స్వాతంత్ర్య దిన వేడుకలను నిర్వహించారు. జనగామ పట్టణంలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో యాదయ్య, బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో నరేందర్‌రెడ్డి, ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో గట్టుమల్లు, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో శ్రీనివాస్, సర్వే, భూమి రికార్డుల కార్యాలయంలో మల్లిరెడ్డి కొండల్‌రెడ్డి, ఆర్టీసీ డిపో శ్రీనివాసరావు, రెడ్డి సంక్షేమ సంఘం వద్ద జిల్లా అధ్యక్షుడు చాడ వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బొడిగం వెంకట్‌రెడ్డి, భాజపా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కేవీఎల్ఎన్‌రెడ్డి, సీపీఐ కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, భవన నిర్మాణ సంఘాల కార్మిక సంఘం వద్ద జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, జిల్లా పెయింటర్ల సంఘం వద్ద సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చిన్నశ్రీనివాస్ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య ఉద్యమ నేపథ్యం, సమరయోధుల త్యాగాలను, స్వాతంత్ర్యానంతర దేశ పరిస్థితులపై ప్రసంగించారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.



విద్యార్థుల ప్రదర్శన



ఉద్యాన, పట్టు, సూక్ష్మ సేద్య పథకాలను వివరించే స్టాళ్లు



ఐసీడీఎస్ ఆధ్వర్యంలో...



పోలీసుల విన్యాసాలు



స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న విప్ వెంకటేశ్వర్లు, కలెక్టర్



చేనేత, జౌళి శాఖ స్టాల్‌లో వస్త్రాలు పరిశీలిస్తున్న మహిళలు

ఆకట్టుకున్న స్టాళ్ల ప్రదర్శన

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దిన వేడుకలలో భాగంగా మంగళవారం పట్టణంలోని మినీ స్టేడియంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. వేడుకలను చూసేందుకు వచ్చిన ప్రజలు, విద్యార్థులు స్టాళ్లలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తిలకించారు. వాటి వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణాభివృద్ధి, ఉద్యాన, పట్టు పరిశ్రమ, చేనేత, జౌళి శాఖ, తూనికలు, కొలతలు, వ్యవసాయ శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు స్టాళ్లను ఏర్పాటు చేశారు.

ఎండ వేడిమితో ఇబ్బందులు




ఎండలోనే కార్యక్రమాలను వీక్షిస్తున్న ప్రజలు



కార్యక్రమంలో మధ్యలో టెంట్లు వేస్తున్న దృశ్యం

జనగామ టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని ధర్మకంచ మినీస్టేడియంలో మంగళవారం జిల్లా స్థాయిలో నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో సరైన ప్రణాళికతో, అవసరాలకు అనుగుణంగా టెంట్లు వేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మినీ స్టేడియం ఆవరణలో వేదిక పక్కనే షామియానాలు ఏర్పాటు చేశారు. వేదిక ముందు సాంస్కృతిక ప్రదర్శన చేసేందుకు జంపఖానాలు వేశారు. అయితే వేదిక ముందు భాగంలో సాంస్కృతిక ప్రదర్శన ఇచ్చే వారి వెనక వైపు టెంట్లు వేస్తే బాగుండేదని వేడుకకు హాజరైన పలువురు అభిప్రాయపడ్డారు. ఎండ తీవ్రత ఎక్కువ అధికమవ్వడంతో సాంస్కృతిక కార్యాక్రమాలు వీక్షించే వారు తీవ్ర ఇబ్బంది పడ్డారు. మధ్యలో అధికారులు ఒక టెంట్ అప్పటికప్పుడు వేయించారు. జనవరిలో గణతంత్ర వేడుకలప్పుడు కూడా ఏర్పాటు సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయినప్పటికీ ఈ సారి కూడా అధికారులు సరిగా ఏర్పాటు చేయకపోవడంపై ప్రజలు మండిపడ్డారు.

జనగామ


జనగామలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఎమ్మెల్యే, విప్, తదితరులు


నర్మెట్ట తహసీల్దార్ కార్యాలయంలో..


జనగామలో ఏబీవీపీ నాయకుల ద్విచక్రవాహన ర్యాలీ

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

జనగామ అర్బన్, జనగామ రూరల్, న్యూస్‌టుడే: నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, పార్టీలు, కుల సంఘాల కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. జనగామ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ యాదగిరి జెండావిష్కరణ చేశారు. డీఆర్‌డీఏ కార్యాలయంలో డీఆర్‌డీవో మేకల జయచంద్రారెడ్డి, చంపక్‌హిల్స్‌లోని ఈడబ్ల్యూఆర్‌సీ కేంద్రంలో ఏపీడీ సరిత, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో బద్రుద్దీన్ జెండావిష్కరణ చేశారు. వడ్లకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో సద్ది నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు సద్ది వెంకట్‌రెడ్డి సోదరులు ఉత్తమ విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రోత్సాహక నగదు అందజేశారు. జడ్పీటీసీ సభ్యురాలు విజయ, ఎంపీడీవో ఎండీ.హషీం, ఈవోపీఆర్‌డీ కతలప్ప, ఏపీవో భిక్షపతి పాల్గొన్నారు. ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి ధర్మ జయప్రకాష్‌నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వైస్ ఎంపీపీ బడికె ఇందిర, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే నివాసంలో జరిగిన వేడుకల్లో యాదగిరిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శాసనమండలి విప్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ప్రేమలతారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు. తెరాస, తెదేపా, కాంగ్రెస్, భాజపా, బీఎస్పీ తదితర పార్టీల కార్యాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు. పట్టణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు పజ్జూరి గోపయ్య, ధర్మశాలలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ప్రమోద్‌కుమార్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. డీసీపీ కార్యాలయంలో డీసీపీ వెంకన్న, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వెంకట్‌రెడ్డి, ఏసీపీ కార్యాలయంలో పద్మనాభరెడ్డిలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఐఎన్‌టీయూసీ అనుబంధ 327 యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సంఘం జిల్లా కార్యదర్శి నరేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సిద్ధార్థ వొకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సాదం సంపత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు జాతీయ జెండాలతో పట్టణంలో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. జాగృతి నిర్వహించిన వేడుకల్లో జిల్లా కోకన్వీనర్ పోత్కనూరి మంజుల తదితరులు పాల్గొన్నారు. రుద్రమదేవి మహిళా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సొసైటీ అధ్యక్షురాలు విజయలక్ష్మి జెండాను ఆవిష్కరించారు.


మద్దూరులో..


జనగామ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో..


కొమురవెల్లి మల్లన్న ఆలయంలో..

చేర్యాల, కొమురవెల్లి(చేర్యాల), న్యూస్‌టుడే: చేర్యాల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు విజయ్‌సాగర్, మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, పోలీసు సర్కిల్ కార్యాలయంలో సీఐ చంద్రశేఖర్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి చంద్రశేఖర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎస్ఆర్వో ఆర్.రాజు, నీటి పారుదలశాఖ కార్యాలయంలో డీఈఈ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టరు పి.బాలభాస్కర్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో సంతోషి, విద్యుత్తుశాఖ కార్యాలయంలో ఏడీఈ హరీశ్, విద్యుత్తు రెవెన్యూ కార్యాలయంలో ఈఆర్వో అంజనేయులు, ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ రమేశ్‌రెడ్డి, ఉపకోశాధికారి కార్యాలయంలో ఎస్టీవో గంగాధర్, స్థానిక జడ్పీఎస్ బాలుర పాఠశాలలో ఎంఈవో రాములు, జడ్పీఎస్ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మంజుభార్గవి, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు బుచ్చిరాములు, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో అధ్యక్షుడు తడ్క లింగమూర్తి, తెరాస మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు కొమ్ము రవి, భాజపా కార్యాలయంలో అధ్యక్షుడు నర్ర మహేందర్‌రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, ఎంపీడీవో రాంప్రసాద్, ఎస్సై లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు. కొమురవెల్లి రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాస్, పోలీసు స్టేషన్‌లో ఎస్సై సతీశ్, మల్లికార్జునస్వామి దేవాలయ కార్యాలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.రామకృష్ణారావు, మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి గీస భిక్షపతి, రాంసాగర్‌లో కొమురవెల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అక్కెనపల్లి నరేందర్‌రెడ్డి, భాజపా కార్యాలయంలో దండ్యాల లక్ష్మారెడ్డి, ఐనాపూర్‌లో ఉమ్మడి మండలాల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పబ్బోజు విజేందర్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ముస్త్యాల జడ్పీఎస్ పాఠశాలకు విరాళాలు వెల్లువలా వచ్చాయి. విశ్రాంత ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి పిల్లలకు టై, బెల్టులు, బ్యాడ్జీల కోసం రూ.11,060లు, సర్పంచి ఎల్లారెడ్డి రూ.5వేలు, కాంగ్రెస్ నాయకుడు కిషన్ మైక్ కోసం రూ.20 వేలు, పిల్లల దుస్తుల కోసం రూ.10వేలు, కంప్యూటర్ శిక్షకుడికి వేతనంగా రూ.36వేలు, విశ్రాంత ఉపాధ్యాయుడు సత్తయ్య రూ.50వేలు పాఠశాల పేరున ఫిక్స్‌డ్ డిపాజిట్, బాలమల్లయ్య రూ.10వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసేందుకు ముందుకొచ్చారు.


తరిగొప్పుల, నర్మెట్ట, న్యూస్‌టుడే: తరిగొప్పుల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహ్మద్ సలీం, పోలీసు స్టేషన్‌లో ఎస్సై రాజేష్‌నాయక్, పంచాయతీల్లో సర్పంచులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. నర్మెట్ట మండల కేంద్రంతో పాటు వెల్దండ, మచ్చుపహాడ్, అమ్మపురం, హన్మంతాపూర్ తదితర గ్రామాల్లో స్వాతంత్ర్య దిన వేడుకలను నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో సీఐ కరీముల్లాఖాన్, తహసీల్దార్ కార్యాలయంలో శ్రీపతి వెంకటేశం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భూక్య పద్మ, పీఏసీఎస్ కార్యాలయంలో ఛైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో భగవాన్, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ అనూరాధ, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం మదారపు రవి, తెరాస కార్యాలయంలో ఎండీ గౌస్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ పెద్ది రాజిరెడ్డి, సర్పంచులు కంతి రాజలింగం, బావండ్లపల్లి భూమాత, లలిత, నాగమ్మ, పెద్ది రజితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు, బచ్చన్నపేట, న్యూస్‌టుడే: మద్దూరు మండల పరిషత్తు కార్యాలయంలో వైస్ ఎంపీపీ చల్ల లక్ష్మినరసింహారెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వీరేందర్, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ప్రవీణ్‌కుమార్, ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి తౌషిక్‌హమ్మద్, ఎమ్మార్సీ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఎంఈవో నరసింహారెడ్డి, బెక్కల్ శివాలి తండాలో సేవాలాల్ లెజెండ్ యూత్ అధ్యక్షుడు దేవేందర్‌నాయక్, ఎస్సీ వసతి గృహంలో వార్డెన్ దేవేందర్‌తోపాటు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. బచ్చన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మండల వైద్యాధికారి సిద్దార్థరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయభాస్కర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పనస అనిత, ఎమ్మార్సీలో ఎంఈవో జనార్దన్, ఐకేపీలో ఏపీఎం నరేందర్, వెటర్నరీ ఆసుపత్రిలో హరికిషన్, పీఏసీఎస్ కార్యాలయంలో ఛైర్మన్ మేకల రంగారెడ్డి, ఈజీఎస్‌లో ఏపీవో కిశోర్‌బాబు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై భరత్‌కుమార్, ఏవో కార్యాలయంలో ఏవో ఝాన్సీ, ఆదర్శ పాఠశాలలలో ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణవేణి, జడ్పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ప్రకాశం, కస్తూర్బాలో ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణవేణి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తెరాస కార్యాలయంలో గంధమాల్ల, నరేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుర్రపు బాల్‌రాజు, భాజపా కార్యాలయం వద్ద కరుణకర్, టీడీపీ కార్యాలయంలో మహేందర్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.


బచ్చన్నపేట తహసీల్దార్ కార్యాలయంలో...


తరిగొప్పుల గ్రామ పంచాయతీ ఆవరణలో..


బచ్చన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో..


చేర్యాల తహసీల్దారు కార్యాలయంలో..


చేర్యాల మండల పరిషత్తు కార్యాలయంలో..


నర్మెట్ట ఎంపీడీవో కార్యాలయంలో..


జనగామ మండల పరిషత్తు కార్యాలయంలో..

జనగామ

కొనసాగుతున్న గుడిసెవాసుల దీక్షలు

జనగామ టౌన్, న్యూస్‌టుడే: కలెక్టరేట్ నిర్మాణం పేరుతో తమ గుడిసెలను తొలగించొద్దని డిమాండ్ చేస్తూ స్థానికంగా ఏసిరెడ్డినగర్ కాలనీ గుడిసెవాసులు చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారానికి 191వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను గుడిసెవాసుల సంఘం నాయకుడు ఎండీ బిస్మిల్లా ప్రారంభించారు. గుడిసెవాసుల సంఘం ప్రతినిధులు గాలమ్మ, యాకమ్మ, రామనర్సమ్మ, నాగమణి, సరోజ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలకు మహర్దశ!

➠ పెరిగిన ఆర్థిక సంఘం నిధులు

➠ హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజాప్రతినిధులు

మద్దూరు, న్యూస్‌టుడే: గాగిల్లాపూర్... మద్దూరు మండలకేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గ్రామం. ఈ పంచాయతీ పరిధిలో శివారు పల్లెగా నారదాసు గుడిసెలు ఉన్నాయి. సుమారు 3వేల జనాభా ఉంది. అయితే గ్రామానికి ఏ విధమైన ఇతర ఆదాయ వనరులు లేవు. నల్లా, ఇంటి పన్నుల ద్వారా, అప్పుడప్పుడు అరకొరగా ప్రభుత్వం మంజూరు చేసే నిధులు మొత్తం కలిపితే వచ్చే ఆదాయం సుమారు రూ.3 లక్షలలోపే. 2015-17 సంవత్సరాలకు సంబంధించి ఇంటి, నల్లా పన్నులతో కలిపి సుమారు రూ.3లక్షల పైనే వసూళ్లయ్యాయి. ఇందులోంచి గ్రామ పంచాయతీ సిబ్బంది జీతభత్యాలు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వాహణ వంటి అవసరాలకు సుమారు రూ.1.50 లక్ష వరకు ఖర్చు అవుతున్నాయి. మిగిలిన కొద్దిపాటి నిధులు స్థానికంగా ఏ అభివృద్ధి పని చేపట్టి పూర్తి చేసే పరిస్థితి లేదు. ఈ పరిస్థితి ఈ ఒక్క గ్రామానిదే కాదు. నిధుల లేమితో ఇలా ఎన్నో గ్రామాలు అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నేరుగా 14వ ఆర్థిక సంఘం నిధులను గ్రామ పంచాయతీలకే అందజేస్తుంది. ఇటీవల గ్రామాల బ్యాంకు ఖాతాల్లో పెద్దమొత్తంలో నేరుగా ఆర్థిక సంఘం నిధులు మంజూరు కావటంతో ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

గతంలో కేంద్ర ప్రభుత్వం 50-30-20 ప్రాతిపదికన గ్రామాలకు, మండలాలకు, జిల్లా పరిషత్తులకు ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేస్తుండేది. అరకొరగా మంజూరయ్యే నిధులు గ్రామాల అభివృద్ధి పనులకు ఏ మాత్రం సరిపోయేవి కావు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలైనా కొంత కాలంగా గ్రామాలు ఆదాయ మార్గాలు లేక అభివృద్ధికి ఆమడదూరంలో ఉంటూ చితికిపోతున్నాయి. చిన్న గ్రామ పంచాయతీల పరిస్థితి మరీ దారుణం. నిధులు లేక పాలన సాగక ప్రగతి వేగం మందగించింది. ఆదాయ మార్గాలు లేకపోవటంతో చాలా గ్రామాల్లో అభివృద్ధి పడకేసింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్రప్రభుత్వం ఆదాయ వనరులు లేని గ్రామాలకు ప్రాధాన్యమిస్తూ మండల, జిల్లా పరిషత్తులకు కోత విధించి వంద శాతం ఆర్థిక సంఘం నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకే అందజేస్తుంది. కేంద్రప్రభుత్వం ఇటీవల మండలంలోని 20 గ్రామాలకు రూ.80.30 లక్షల ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేసింది. ఒక్కో గ్రామానికి జనాభా ప్రాతిపదికన రూ.2.37 లక్షల నుంచి అత్యధికంగా రూ.6.68 లక్షలు మంజూరయ్యాయి. మంజూరైన నిధుల నుంచి 20 శాతం విద్యుత్తు బిల్లులకు పోగా, మిగతా వాటిని గ్రామాల అభివృద్ధికి వినియోగించుకోవచ్చు.

వినియోగం ఇలా...

ఏటా కేంద్రప్రభుత్వం మంజూరు చేసే ఆర్థిక సంఘం నిధులను ప్రజాప్రతినిధులు గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు మాత్రమే వినియోగించాలి. పంచాయతీకి సమకూరిన నల్లా, ఇంటి పన్నుల నుంచి సిబ్బంది జీతభత్యాలు పోగా, ఇతర శాశ్వత నిర్మాణాలకు ఉపయోగించుకోవచ్చు. అయితే ఆర్థిక సంఘం నిధులను విద్యుత్తు బిల్లులను చెల్లించటంతోపాటు తాగు నీటి వసతికి, మురుగు కాల్వల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ, మురుగు కాల్వలపై స్లాబులు, స్వల్ప పరిమాణంలో సీసీ రోడ్ల నిర్మాణాలకు మాత్రమే వినియోగించాలి. ఆర్థిక సంఘం నిధుల నుంచి పంచాయతీ సిబ్బంది జీతభత్యాలను చెల్లించకూడదు. గతంలో 50 శాతం గ్రామాలకు మంజూరయ్యే ఆర్థిక సంఘం నిధులు ఏ విధమైన అభివృద్ధి పనులకు సరిపోక అభివృద్ధి కుంటుపడేదని, ప్రస్తుతం కేంద్రప్రభుత్వం ద్వారా 14వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామాలకు మంజూరవుతుండటంతో, ఇక గ్రామాలు అభివృద్ధి బాటలో సాగే అవకాశం ఉందని పలువురు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిధుల లేమితో అభివృద్ధి కుంటుపడింది

అందె భూపతి, సర్పంచి, రేబర్తి



ప్రభుత్వం నుంచి గ్రామాలకు ఏ విధమైన నిధుల కేటాయింపు లేకపోవటంతో అభివృద్ధి కుంటుపడింది. ఇంటి, నల్లా పన్నుల వసూళ్ల ద్వారా వచ్చే ఆదాయం సిబ్బంది జీతభత్యాలకు, పారిశుద్ధ్య నివారణ, నీటి వసతుల కల్పనకే సరిపోతుంది. గ్రామాన్ని అభివృద్ధి చేద్దామని సర్పంచిగా ఎన్నికయ్యా. కానీ పంచాయతీకి ఏ విధమైన ఆదాయ వనరులు లేకపోవటం ఇబ్బందిగా మారింది. ఒక్కో సమయంలో సిబ్బంది జీతభత్యాలకే ఆదాయం సరిపోవటం లేదు. 14 ఆర్థిక సంఘం నిధులు విడుదలవడం ఊరట అని చెప్పవచ్చు.

నిధుల పెంపుతో అభివృద్ధి

కామిడి రజిత, సర్పంచి, సలాఖపూర్



కేంద్ర ప్రభుత్వం నేరుగా గ్రామాలకు 14వ ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేయడం ఆనందదాయకం. నిధుల లేమితో అభివృద్ధి కుంటుపడిన గ్రామాలు ఆర్థిక సంఘం నిధుల పెంపుతో అభివృద్ధి చెందే అవకాశం ఉంది. మండల, జిల్లా పరిషత్తుల నిధులకు కోత విధించి కేంద్రప్రభుత్వం పంచాయతీలకు ప్రాధాన్యం ఇవ్వడం శుభసూచకం. అయితే మంజూరయ్యే నిధుల నుంచి 20 శాతం విద్యుత్తు బిల్లులను చెల్లించాలనే నిబంధనను ఉపసంహరిస్తే బాగుంటుంది.

నిబంధనల మేరకు వినియోగించాలి

శ్రీనివాస్‌వర్మ, ఈవోపీఆర్డీ, మద్దూరు

కేంద్ర ప్రభుత్వం నేరుగా గ్రామ పంచాయతీలకు మంజూరు చేస్తున్న ఆర్థిక సంఘం నిధులను ప్రజాప్రతినిధులు నిబంధనల ప్రకారం వినియోగించాల్సి ఉంటుంది. గతంలో కొంతమంది ప్రజాప్రతినిధులు అవగాహన లోపంతో ఆర్థిక సంఘం నిధులను సిబ్బంది జీతభత్యాలకు, ఇతర అవసరాలకు వాడి సమస్యలకు కారణమయ్యారు. ఇలాంటి సమస్యలు పునావృతం కాకుండా కార్యదర్శుల సూచనలతో నిధులను వినియోగించాలి. కేంద్రప్రభుత్వం పెద్ద మొత్తంలో మంజూరు చేస్తున్న 14వ ఆర్థిక సంఘం నిధుల వల్ల గ్రామాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఆ దిశగా ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టి నిధులను సద్వినియోగం చేసుకోవాలి.



జనగామ టౌన్:


కృష్ణ: **జయ జానకి నాయక**

దేవి: **ఫిదా**



గ్యాస్ సరఫరా

జనగామ టౌన్, న్యూస్‌టుడే: పట్టణ, మండలంలోని పలు గ్రామాలకు చెందిన భారత్ గ్యాస్ వినియోగదారులకు బుక్ చేసుకున్న 24గంటల్లోగా గ్యాస్ సరఫరా చేస్తున్నట్లు ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. అలాగే అత్యవసరంగా గ్యాస్ కావాల్సిన వారికి బుక్ చేసుకున్న వెంటనే మూడు గంటల్లో కూడా గ్యాస్ సరఫరా చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. సరఫరా ఇతర సమస్యల సమాచారం కోసం 08716-221725, 08716-223999 నెంబర్లను సంప్రదించాలని కోరారు. అలాగే 94401 56789 ఆన్‌లైన్ నెంబర్ ద్వారా గ్యాస్ బుక్ చేసుకోవాలని సూచించారు. * జనగామ పట్టణ, మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఇండేన్ గ్యాస్ వినియోగదారులకు బుక్ చేసుకున్న 24గంటల లోపు సిలిండర్లను పంపిణీ చేయనున్నట్లు ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. సరఫరా ఇతర సమస్యలకు 98485 94391 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.



ఆసుపత్రి సమాచారం

జనగామటౌన్, న్యూస్‌టుడే: * ఓపీ వేళలు: ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం గం.2.00 వరకు * అత్యవసర సేవలు: 24 గంటలు అందుబాటులో ఉంటాయి * ఆసుపత్రి ఫోన్ నెం.08716-224108 * ఆసుపత్రి అత్యవసర విభాగం ఫోన్ నెం:08716-223108 * వివిధ విభాగాల్లో అందుబాటులో ఉండే వైద్యులు: స్త్రీ వైద్య నిపుణులు: డాక్టర్ బి.ఛాయాదేవి, స్వప్న, స్వప్నరాథోడ్, విజేత * చిన్న పిల్లల విభాగం: డాక్టర్ శ్రీనివాస్ * చెవి, ముక్కు, గొంతు విభాగం: డాక్టర్ ఎస్.మహేశ్‌కుమార్ * ఎముకల చికిత్స విభాగం: డాక్టర్ బాలాజీ * జనరల్ సర్జన్ విభాగం: డాక్టర్ ఆర్.విద్యాసాగర్ * మత్తు(అనస్తీషియా) విభాగం: డాక్టర్ స్రవంతి, పాథలాజిస్ట్ విభాగం: డాక్టర్ సుంకరి నరేశ్ * దంత విభాగం: డాక్టర్ ఎస్.ప్రవీణ్ * సాధారణ చికిత్సల విభాగం: డాక్టర్ సుగుణాకర్‌రాజు, డాక్టర్ పూర్ణచందర్ * డ్యూటీ డాక్టర్ వివరాలు: ఆసుపత్రిలో నేడు డాక్టర్ స్వప్న రాథోడ్ 24 గంటల పాటు డ్యూటీ డాక్టర్‌గా అందుబాటులో ఉంటారు.

రైతులకు జర్కిన్ల అందజేత

లద్నూరు(మద్దూరు), న్యూస్‌టుడే: లద్నూరులో విజయ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం 120 మంది రైతులకు ప్రోత్సాహకంగా జర్కిన్లను పంపిణీ చేశారు. సహకార సంఘం ఛైర్మన్ హిదయతుల్లా అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి సర్పంచి పుట్ట రజిత ముఖ్య అతిథిగా హాజరై రైతులకు జర్కిన్లను అందజేశారు. ఎంపీటీసీ సభ్యురాలు పుష్ప, కనకరాజు, సంఘం డైరెక్టర్లు రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సంఘం కమిటీ ఎన్నిక

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: జనగామ అర్బన్ ఆటో డ్రైవర్ల సంఘం నూతన కమిటీని ఆటో డ్రైవర్ల యూనియన్ అడ్‌హక్ కమిటీ కన్వీనర్ జేరిపోతుల కుమార్ సమక్షంలో మంగళవారం స్థానికంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా మహ్మద్ సర్వర్, ఉపాధ్యక్షుడిగా కందుల రాజు, ప్రధాన కార్యదర్శిగా మజ్జిగ నర్సింహ, సహాయ కార్యదర్శిగా దాసరి పరశురామ్, కోశాధికారిగా మారపెల్లి మోహన్, ప్రచార కార్యదర్శిగా మబ్బు పరశురాములు, న్యాయ సలహాదారుడిగా శ్రీరాం శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా మహ్మద్ సయ్యద్, మద్దూరి రమేశ్, కార్యవర్గ సభ్యులుగా బొట్ల కుమారస్వామి, నూకల కృష్ణ, పారుపెల్లి శంకర్, పిట్టలి శ్రీనివాస్, గున్నాల వెంకట్‌రెడ్డి, యాసరబోయిన లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు. జనగామ అర్బన్ ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దిన వేడుకలను నిర్వహించారు. సంఘం జిల్లా కన్వీనర్ జేరిపోతుల కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సంఘం నాయకులు రమేశ్, కందుల రాజు, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

చేర్యాల, న్యూస్‌టుడే: కడవేర్గు జడ్పీఎస్ పాఠశాల ఆవరణలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కానాల సరోజన స్మారకార్థం డాక్టరు కె.పోల్‌రెడ్డి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.నరేందర్, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలోయువకులు, గ్రామస్థులు ఉత్సాహంగా రక్తదానం చేశారు. సర్పంచి ఖుర్షిదా బేగం, ఎంపీటీసీ సభ్యుడు అనంతుల పరమేశ్వరి, ఉపసర్పంచి తాళ్లపల్లి రమేశ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నేతి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

‘తండాలను గ్రామ పంచాయతీగా ప్రకటించాలి’

అంకూషాపూర్(తరిగొప్పుల), న్యూస్‌టుడే: అంకుషాపూర్ గ్రామ పరిధిలోని ఏడు తండాలను కలిపి బంజారా గ్రామ పంచాయతీగా నామకరణం చేయాలని పలువురు తండావాసులు డిమాండ్ చేశారు. అనంతరం సర్పంచి ఎర్రోజు భిక్షపతి, వైస్ ఎంపీపీ నూకల కృష్ణమూర్తిలకు వినతి పత్రం అందజేశారు. ఉపసర్పంచి బుచ్చిరాజు, పూలసింగ్, లచ్యా, బాలు, మహేందర్, శంకర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారి జయంతి

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: మలిదశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి జయంతిని మంగళవారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు దీగోజు నరసింహాచారి మాట్లాడుతూ జనగామ జిల్లాకు శ్రీకాంతాచారి పేరును పెట్టాలని అన్నారు. విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. సంఘం నాయకులు దీగోజు సాంబయ్య, నర్సింహాచారి, రాజు, దామోదర్, శ్రీనివాస్, నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేత

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: మిషన్ ఎథికల్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 14న జిల్లాలోని 75 పాఠశాలల్లో నిర్వహించిన నీతి కథల పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాన్ని అందించినట్లు మిషన్ ఎథికల్ ఇండియా ప్రతినిధి గుగ్గిళ్ల రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 75 పాఠశాలలకు గానూ పాఠశాలకు రూ.వెయ్యి చొప్పున అందజేసినట్లు తెలిపారు. స్వాతంత్ర్య దిన వేడుకలలో భాగంగా ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా నగదుతో పాటు, ప్రశంసాపత్రాలను అందజేసినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు బెంచీల వితరణ

దూల్మిట్ట(మద్దూరు): దూల్మిట్ట ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు గ్రామానికి చెందిన ‘సోహిల ఫౌండేషన్’ వ్యవస్థాపకుడు గునుగుల శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం సుమారు రూ.3 లక్షల విలువైన బెంచీలను అందజేశారు. ఉన్నత పాఠశాలకు 50 బెంచీలతోపాటు ఉపాధ్యాయులకు ఏడు టేబుళ్లు, ప్రాథమిక పాఠశాలకు 10 బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాశికంటి యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఇన్ ఛార్జి ఎంఈవో మొగుళ్ల నరసింహారెడ్డి, విశ్రాంతి ఉపాధ్యాయులు మాధవరెడ్డి, వరదారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డ్రమ్ వితరణ

నర్మెట్ట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు గంగం ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం గంగం నరసింహారెడ్డి డ్రమ్ వితరణ చేశారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు శ్యామూల్ ఆనంద్, రవీందర్, లక్ష్మీనర్సయ్య, కిష్టయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బంజారా సంఘం మండల అధ్యక్షుడిగా కాశీరాం

నర్మెట్ట, న్యూస్‌టుడే: మండలంలోని బంజారా సంఘాలన్నీ కలిపి నూతనంగా బంజారా సంఘం మండల అధ్యక్షుడిగా రత్న తండాకు చెందిన ధరావత్ కాశీరాం నాయక్‌ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీని ప్రకటించి ప్రకటించిన అనంతరం మాట్లాడుతూ నేటి నుంచి తీజ్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి గుగులోతు కృష్ణ, ఉపాధ్యక్షుడు తేజావత్ గోవర్ధన్, కార్యదర్శి తేజావత్ మోహన్, సలహాదారుడు నవీన్, మాలోత్ రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శి గోపాల్, శ్రీనివాస్, సుమన్, ప్రవీణ్, సాయినాథ్‌లు ఎన్నికయ్యారు

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నాణ్యమైన ఉన్నత విద్యను అందిద్దాం

కేయూ వీసీ ఆచార్య సాయన్న



జెండా వందనం చేస్తున్న వీసీ సాయన్న, ఉద్యోగులు, అధికారులు

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి నాణ్యమైన ఉన్నత విద్యను అందించడానికి అధ్యాపక, ఉద్యోగవర్గాలు నిరంతరం శ్రమించాలని కేయూ ఉపకులపతి ఆచార్య రొడ్డసాయన్న ఉద్ఘాటించారు. మంగళవారం కేయూ పరిపాలనా భవనంపై జాతీయ జెండాను సాయన్న ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఉద్యోగ, అధ్యాపక, విద్యార్థి, పరిశోధక వర్గాలను ఉద్దేశించి సాయన్న ప్రసంగిస్తూ ఈనెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కేయూలో న్యాక్ బృందం పర్యటించనున్న నేపథ్యంలో మంచి గ్రేడు కోసం నడుంబిగించాలని పిలుపునిచ్చారు. అనంతరం బోధన, బోధనేతర సిబ్బందికి నిర్వహించిన క్రీడల్లో విజేతలకు ఆయన బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.పురుషోత్తం, అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధకులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో..



జెండాకు గౌరవ వందనం చేస్తున్న జిల్లా ప్రధాన జడ్జి తిరుమలాదేవి, న్యాయమూర్తులు

వరంగల్ న్యాయ విభాగం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టులో ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈడ తిరుమలాదేవి జాతీయజెండా ఆవిష్కరించారు. జిల్లా కోర్టు ఆవరణలో మంగళవారం న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయ శాఖ ఉద్యోగుల సమక్షంలో ప్రధాన న్యాయమూర్తి జాతీయజెండాను ఎగువేశారు. కార్యక్రమంలో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తులు ఎన్.జయరాజ్, బి.ఎన్.జగ్జీవన్‌కుమార్, పి.నారాయణబాబు, డి.చిరంజీవులు, పదవీ విరమణ చేసిన న్యాయమూర్తి వెంకటరమణ, సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి తీగల జీవన్‌గౌడ్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, ఉద్యోగులు, న్యాయవాదుల గుమస్తాలు పాల్గొన్నారు. జిల్లా బార్ అసోసియేషన్ భవనంపై అసోసియేషన్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు పాల్గొన్నారు.

సౌర విద్యుత్తు ఉత్పత్తి పెంచేందుకు కృషి

వడ్డేపల్లి, న్యూస్‌టుడే : ఉత్తర విద్యుత్తు పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) ప్రధాన కార్యాలయం విద్యుత్తు భవన్ ముందు సంస్థ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు త్రివర్ణ పతాకం ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎండీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని చెప్పారు. వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్తును సరఫరా చేయడానికి రూ.190 కోట్లు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. సౌర విద్యుత్తు ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు బి.వెంకటేశ్వరరావు, బి.నర్సింగరావు, చీఫ్ జనరల్ మేనేజర్లు పి.సంధ్యారాణి, టి.సదర్‌లాల్, వి.మోహన్‌రావు, పి.సత్యనారాయణ, వి.తిరుపతిరెడ్డి, బి.అశోక్‌కుమార్, నగేశ్, చీఫ్‌విజిలెన్స్ అధికారి నార్లయాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



జెండా ఎగురవేస్తున్న ఎన్పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు

బంగారు తెలంగాణ సాధనకు కృషి

జిల్లాపరిషత్, న్యూస్‌టుడే: ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో బంగారు తెలంగాణ సాధన కోసం పని చేయాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జి.పద్మ అన్నారు. మంగళవారం జడ్పీ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గ్రామాలలో నిజమైన లబ్ధిదారులకు వాటిని అందించడంలో పంచాయతీరాజ్ ఉద్యోగులు పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో విజయ్‌గోపాల్, డిప్యూటీ సీఈవో అనిల్‌కుమార్‌రెడ్డి, పర్యవేక్షకులు శ్రీనివాస్‌రెడ్డి, సునీత, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ జిల్లా ప్రజాపరిషత్ ఆవరణలో..

జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో..

వరంగల్ వ్యవసాయం, న్యూస్‌టుడే : హన్మకొండలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా కార్యాలయంలో డీసీసీబీ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ జనరల్ మేనేజర్ పాక శ్రీనివాస్, డైరెక్టర్లు కేడల జనార్దన్, నీరజ, పొలెపాక శ్రీనివాస్, మేనేజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.



డీసీసీబీలో మాట్లాడుతున్న ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి

కొన్నా..
కోసినా కన్నీరే..!

కొన్నా.. కోసినా కన్నీరే వస్తోం దని ఉల్లిగడ్డల ధరలు పెరిగిన నేపథ్యంలో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వంటింట్లోకి వెళ్లినా ఉల్లి ఘాటు సోకడం లేదు. పది రోజు లుగా పెరిగిన ధరలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పది రోజుల క్రితం వరకు రూ.100 ఇస్తే పది కిలోలు వచ్చిన ఉల్లి ప్రస్తుతం మూడు కిలోలకే పరిమితమైంది. వరంగల్ నగరంతో పాటు హంటర్‌రోడ్డు, ప్రధాన కూడళ్లలో 100/10 అని బోర్డులు రాసి కొనేవారి కోసం ఎదురుచూసిన వ్యాపారులు నేడు పెరిగిన ధరతో తట్టాబుట్ట సర్దుకున్నారు. ప్రస్తుతం నగరంలో చాలా చోట్ల ఉల్లి కనిపించడం లేదు. ఉల్లిగడ్డ లేకుండా కూరలు ఎలా చేయాలా అని గృహిణులు ఆందోళన చెందుతున్నారు. ఉన్న ట్టుండి ఒక్కసారిగా ఉల్లి ధర ఎందుకు పెరిగింది, దీని ప్రభావం నగరంపై ఎలా ఉంది.. ధరలు మళ్లీ ఎప్పుడు తగ్గుతాయనే విషయాలపై వివిధ వర్గాలను 'న్యూస్ టుడే' సంప్రదించింది. వారి అభిప్రా యాలు వారి మాటల్లోనే..

\- న్యూస్‌టుడే, పాతబీటుబజార్ (మట్టెవాడ)



- పెరిగిన ఉల్లి ధరలతో తగ్గిన అమ్మకాలు
- పాతబీటుబజార్ వెలవెల
- కొత్త పంట వచ్చే వరకు ధరల పెరుగుదల



పెరిగిన ధరలతో బోసిపోయిన పాతబీటుబజార్‌లోని ఓ హోల్‌సేల్ దుకాణం

ఒక్కసారిగా తగ్గిన అమ్మకాలు

\- మహ్మద్ అలీ, అధ్యక్షుడు, తెలంగాణ, వరంగల్ ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డ, అల్లం, ఆలుగడ్డ అసోసియేషన్



నాణ్యతను బట్టి గతంలో కిలో రూ.10 నుంచి 12 వరకు ఉండేది. ఒక్కసారిగా పెరిగిన ధరలతో అమ్మకాలు తగ్గాయి. ప్రతి రోజు మా హోల్‌సేల్ దుకాణం నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలకు 3, 4 లారీల ఉల్లిలోడ్ సరఫరా చేసే వాళ్లం. ప్రస్తుతం ఒక లారీ సరకు కూడా అమ్మలేకపోతున్నాం. ప్రస్తుతం మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో మాత్రమే ఉల్లిగడ్డ అందుబాటులో ఉంది. ధరలు పెరగడంతో అక్కడి రైతులు ఉల్లిగడ్డను మార్కెట్‌లో అమ్మడానికి ఆసక్తిని చూపడం లేదు. ఈ ధర ఇంకా పెరుగుతుందని చెబుతున్నారు. కొత్త పంట వచ్చే వరకు ఇలాగే ఉంటుంది. పెరిగిన ధరలతో వినియోగదారులతో పాటు హోల్‌సేల్ దుకాణదారులు కూడ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అధిక ధరలతో సరకు తెప్పించడం లేదు

\- నరసింహరాములు, పాతబీటు బజార్ ఉల్లిగడ్డ వ్యాపారి



ప్రస్తుతం పెరిగిన ధరలతో గిరాకీ ఉంటుందని అనుకోవడం లేదు. అందుకే ఉల్లి గడ్డ రేటు పెరిగిన తర్వాత ఇప్పటివరకు కొత్త లోడు తెప్పించలేదు. వరంగల్, హన్మకొండ, కాజీపేట దుకాణదారులకు రోజూ దాదాపు 400 ఉల్లి బస్తాలను అమ్మేవాళ్లం. ప్రస్తుతం హోల్‌సేల్‌లో కిలో రూ.25 నుంచి 30 వరకు ఉండడంతో 50 బస్తాలు కూడా అమ్ముడుపోవడం లేదు. నా దగ్గర పాత స్టాక్ అంటూ ఏమీ లేదు. ఇపుడున్న సరకును విక్రయించుకుంటే చాలు.

కొనుగోళ్లు లేక పాడవుతున్న ఉల్లి

\- శంకర్, హోల్‌సేల్ వ్యాపారి



ధర పెరిగి అంతో ఇంతో కొనుగోళ్లు ఉంటాయని కొత్త సరకు తెప్పించాను. ఐదు రోజులుగా పెరిగిన ధరలతో గిరాకీ లేకుండాపోయింది. పాత స్టాక్‌తో పాటు కొత్త స్టాక్ మామూలు రకం ఉల్లి గడ్డ బస్తాలు పాడవుతున్నాయని గాలికి ఆరబెట్టాను. మధ్యప్రదేశ్‌లో భారీగా కురిసిన వర్షాలకు ఉల్లిపంట చేతికి రాకపోడంతో ధరలు పెరిగాయి. లాభం లేకపోయినా కొన్న ధరకే సరకును విక్రయించాలని చూస్తున్న.

ఉల్లి లేకుండా వంట ఎలా..?

\- దండి స్వప్న, మధురానగర్‌కాలనీ, ఎనుమాముల



ఉల్లిగడ్డ ముక్కలు లేకుండా కూరలు చేయలేను. ఉల్లి లేకుండా చేసిన కూర చేదుగా ఉంటుంది. ప్రతి వారం మూడు కిలోల ఉల్లి గడ్డలు మాకు అవసరం ఉంటాయి. ఒక్కసారిగా పెరిగిన ఉల్లి ధరతో ఇబ్బందులు పడుతున్నాం. వారం రోజుల క్రితం రూ.8లకే కిలో కొన్నాం, అదే ఉల్లి నేడు కిరాణ షాపుల్లో రూ.45 చొప్పున అమ్ముతున్నారు. అవసరమైతేనే ఉల్లిని వాడుకోవాల్సి వస్తోంది.

అప్పుడు టమాట, ఇప్పుడు ఉల్లి..

\- మల్లూరి సుజాత, ఎస్‌ఆర్ నగర్, దేశాయిపేట



గత నెలలో టమాట ధరలు పెరిగి సతమతమయ్యాం. ఇప్పుడిప్పుడే టమాట ధరల్లో మార్పు వస్తోంది... అనుకునేలోపే ఉల్లి ధర అమాంతంగా పెరిగిపోయింది. రానున్న రోజుల్లో అన్ని కలిపి కూరలు వండాలంటే సాధ్యం కాకపోవచ్చేమో. ఇదే పాతబీటుబజార్‌లో 5 కిలోల ఉల్లిని రూ.50 చొప్పున కొనుగోలు చేశాను. అదే యాభై రూపాయలకు ప్రస్తుతం కేవలం కిలోన్నర ఉల్లి మాత్రమే వచ్చింది.

పెరిగిన ధరలతో ఇబ్బందులు

\- పక్కీర దయమణి, మట్టెవాడ



ఉన్నట్టుండి ఒక్కసారిగా పెరిగిన ఉల్లి ధరతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. కిరాణం షాపుల్లో ఎక్కువ రేట్లకు అమ్ముతున్నారని హోల్‌సేల్ షాపులకు వస్తే ప్రయాణ ఖర్చులతో కలిపి పెరిగిన కిలో ఉల్లి ధరకు ఐదు రూపాయలు అదనంగా ఎక్కువ అవుతోంది. మాది మధ్య తరగతి కుటుంబం కావడంతో ఓ 3 కిలోలు కొందామనుకున్నా పెరిగిన ధరతో ఇబ్బందికర పరిస్థితి నెలకొంది.

పరిష్కారం దిశగా ఉద్యోగుల సమస్యలు

\- న్యూస్‌టుడే, కేయూ క్యాంపస్

గత నాలుగు నెలలుగా తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన నిర్వహిస్తున్న కేయూ దినసరి వేతన ఉద్యోగులు కొద్దిగా మెత్తపడ్డట్లు తెలుస్తోంది. తమ న్యాయమైన 12 కోరికలను నెరవేర్చాలని కేయూలోని అన్ని విభాగాల దినసరి, లంసమ్ వేతనాలపైన విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు 125 రోజుల నుంచి కేయూ పరిపాలనా భవనం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. తెలంగాణ కాకతీయ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో పలు రూపాల్లో ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికే పలు మార్లు కేయూ వీసీ, రిజిస్ట్రార్ కార్యాలయాలను దిగ్బంధించారు. కేయూ వీసీతోపాటు ఉన్నతాధికారులు పలుమార్లు ఉద్యోగ సంఘం నేతలతో చర్చలు జరిపారు. అయినా సమస్య కొలిక్కిరాలేదు. పశ్చిమ శాసన సభ్యుడు దాస్యం వినయ్‌భాస్కర్ కూడా జోక్యం చేసుకొని ఆందోళన విరమించాలని నేతలను కోరారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి కూడా ఉద్యోగ సంఘాల నేతలతో చర్చించినట్లు సమాచారం. రెండు రోజుల కిందట ఉద్యోగులతో జరిపిన చర్చలు కొలిక్కి వచ్చినట్లు తెలిసింది. ఈనెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కేయూలో న్యాక్ బృందం పర్యటించనుంది. ఈ నేపథ్యంలో ఉద్యోగులు పరిపాలనా భవనం ఎదుట దీక్షలు చేపడితే దాని ప్రభావం విశ్వవిద్యాలయంపైన పడుతుందని, గ్రేడు కేటాయింపుల్లో నష్టం జరుగుతుందని అధికారులు, అధికార పార్టీ నేతలు భావించి ఉద్యోగులతో చర్చించి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇచ్చినట్లు సమాచారం. దిగివచ్చిన ఉద్యోగులు బుధవారం దీక్షలను విరమించడానికి అంగీకరించినట్లు తెలిసింది. కేయూ అధికారులు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమించనున్నట్లు సమాచారం. ఇదే జరిగితే న్యాక్ బృందం రావడానికి ముందుగా అధికారులు ఊపిరి పీల్చుకుంటారు.



నేటి చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
	కిలో వెల రూపాయలలో	
ఫారం	72	71
హోల్‌సేల్	-	-
లైవ్ రిటైల్	86	86
డ్రెస్డ్ స్కిన్‌తో	120	125
స్కిన్‌లెస్	142	146

సుగుణ : 93479 48884, 93464 02116
వెన్‌కాబ్ : 98492 19870 న్యూస్‌టుడే, కాజీపేట

సమస్యల పరిష్కారానికి సహకరించండి

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: తమ సమస్యలను పరిష్కరించాలని గత మూడు వారాలుగా పలు రూపాల్లో ఆందోళన చేస్తున్న కేయూ తాత్కాలిక అధ్యాపకులు తమ సమస్యల పరిష్కారం కోసం స్వాతంత్ర్య సమరయోధులు సహకరించాలని కోరారు. కేయూ తాత్కాలిక అధ్యాపకుల సంఘం నేతలు మంగళవారం స్వాతంత్ర్య సమరయోధుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జపూరి వెంకటయ్యను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. సమస్యలను కేయూ వీసీ దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఇందుకు వారు తమకు పూర్తి మద్దతు ఇస్తామని చెప్పారని అధ్యాపకుల సంఘం నేతలు జె.తిరుపతిరాజ్, ఎస్.కిరణ్‌గౌడ్, జయప్రకాశ్, రాజేంద్రప్రసాద్, గిరిలు చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుల సంఘం నేతలు వై.కొమురయ్య, ఎస్.బాబు, ఎం.లచ్చయ్యలు తమ ఆందోళనకు సంఘీభావాన్ని తెలిపారని వివరించారు.



స్వాతంత్ర్య సమరయోధుల సంఘం నేతలకు వినతిపత్రమిస్తున్న అధ్యాపకులు

ఉద్యోగులు ఆందోళన విరమించండి



ప్రసంగిస్తున్న శ్రీనివాస్

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయం దినసరి, లంసమ్ వేతన ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళనను విరమించాలని కేయూ సాంకేతిక ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుల్లా శ్రీనివాస్ కోరారు. ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిశీలించడానికి కేయూ ఉన్నతాధికారులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మంగళవారం కేయూలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఉద్యోగుల సమస్యలు న్యాయమైనవే అని పేర్కొన్నారు. ఈ నెలాఖరున కేయూకు న్యాక్ బృందం వస్తున్న నేపథ్యంలో విశ్వవిద్యాలయం, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆందోళన విరమించి అధికారులకు సహకరించాలని చెప్పారు. ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న తెలంగాణ కాకతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు కూడా ఆందోళన విరమించాలని అన్నారు. న్యాక్‌లో ఉత్తమ గ్రేడు రావడానికి అందరు సమిష్టిగా కృషిచేయాలని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వి.నందయ్య, నేతలు ఎస్.బాలజీ, కేవీఎన్.రావు, ఎన్.రాము, వై.బాబు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎద ఎదా ఉప్పొంగె..

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

పంద్రాగస్టు వేడుకలు అంబరాన్ని అంటాయి.. వరంగల్ అర్బన్, వరంగల్‌రూరల్, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ జిల్లాల్లో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

–న్యూస్‌టుడే యంత్రాంగం

వరంగల్ అర్బన్ జిల్లా





గౌరవ వందనం స్వీకరిస్తున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తూ..











విద్యార్థుల నృత్య ప్రదర్శనలు







హన్మకొండలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న సీపీ సుధీర్‌బాబు, కలెక్టర్ ఆమ్రపాలి, మున్సిపల్ కమిషనర్ శ్రుతి

వరంగల్ రూరల్ జిల్లా



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న శాసన మండలి విప్ రాజేశ్వర్‌రెడ్డి



స్వాతంత్ర్య సమరయోధులతో..





విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా







విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు







స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న స్పీకర్

మహబూబాబాద్ జిల్లా





స్వాతంత్ర్య సమరయోధులతో మాట్లాడుతూ...





పరేడ్‌లో పాల్గొన్న ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీపీ ఆచార్య, చిత్రంలో కలెక్టర్ ప్రీతి, ఎస్పీ కోటిరెడ్డి



సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థినులు

జనగామ జిల్లా



నృత్యం చేస్తున్న విద్యార్థులు



బతుకమ్మ, బోనాలతో వస్తూ..



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ వెంకటేశ్వర్లు



రోడ్డు ప్రమాదంలో మాణిక్యాపూర్ రైతు మృతి

భీమదేవరపల్లి, న్యూస్‌టుడే: వరంగల్ అర్బన్ జిల్లా భీమదేవపల్లి మండలంలోని మాణిక్యాపూర్ గ్రామానికి చెందిన రైతు పాడి పశువుల కొనుగోలుకు వెళ్లి తిరిగి వస్తుండగా తూర్పు గోదావరి జిల్లా కొయ్యలగూడెం వద్ద జరిగిన ప్రమాదంలో మృత్యువాతపడ్డారు. గ్రామానికి చెందిన ఎంబాడి సాంబయ్య (45), పెట్టెం భిక్షపతి, ఎంబాడి నవీన్, అచ్చ హరీశ్‌లు పాడి పశువుల కొనుగోలుకు విజయ నగరం జిల్లా జామి మండలం అలమండలో ఆదివారం జరిగే సంతకు వెళ్లారు. సంతలో పాడి పశువులు కొనుగోలు చేసి చిన్న లారీలో పశువులతో ఇంటికి తిరిగి వస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున తూర్పు గోదావరి జిల్లా కొయ్యలగూడెం జాతీయ రహదారిలో చిన్న లారీ డ్రైవర్ వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపి బహిర్భూమికి వెళ్లారు. వెనుక నుంచి వేగంగా వచ్చిన ఇసుక లారీ ఢీ కొట్టడంతో చిన్న లారీ పల్టీలు కొట్టగా అందులో ఉన్న సాంబయ్య అక్కడికక్కడే మృతి చెందారు. భిక్షపతి, నవీన్, హరీశ్‌లు తీవ్రంగా గాయపడటంతో 108 సిబ్బంది జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో మూడు పాడి పశువులు సైతం చనిపోయాయి. అదే వాహనంలో సాంబయ్య కుమారుడు నవీన్ స్వల్పంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మాణిక్యాపూర్ సర్పంచి వనపర్తి రాజయ్య, ఎంపీటీసీ సభ్యుడు గడ్డం వెంకన్న, మాజీ సర్పంచులు పెట్టెం రాంనారాయణ, గొల్లూరి ప్రవీణ్‌కుమార్‌లు ఘటనా స్థలానికి తరలి వెళ్లారు.


మృతి చెందిన సాంబయ్య

చదువును వదులుకోలేక తనువు చాలించిన యువతి

వాజేడు, న్యూస్‌టుడే: చదువంటే ఆ యువతికి ఎనలేని ఇష్టం.. చదువుకోవాలని ఉన్నా కుటుంబంలోని ఆర్థిక ఇబ్బందులతో కష్టం.. తండ్రి లేడు.. అక్కకు ఈ ఏడాది జూన్‌లో పెళ్లి చేశారు. పెళ్లికి చేసిన అప్పులే తీరలేదు.. కుటుంబం గడవాలంటే కూలి పనులు చేసుకోవాల్సిందే.. చదువుకుంటా నమ్మా అంటే ఈ ఏడాది అమ్మ వద్దంది.. చదువును వదులుకోలేక పుస్తకాలపై మమకారాన్ని చంపుకోలేక యువతి తనువు చాలించిన సంఘటనతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాజేడు మండలం కృష్ణాపురం గ్రామంలో తీరని విషాదాన్ని నింపింది. పేరూరు ఎస్సై శివప్రసాద్ కథనం మేరకు.. కృష్ణాపురం గ్రామానికి చెందిన సప్పా రత్నమ్మకు ఇద్దరు కూతుళ్లు. పిల్లల చిన్నతనంలోనే భర్త మృతి చెందాడు. ఇద్దరు కూతుళ్లలో పెద్దామెకు నెలన్నర కిందట పెళ్లి చేశారు. చిన్నకూతురు సప్పా పుష్ప(18) ఈ ఏడాది ఇంటర్ పూర్తి చేసింది. ఏటూరు నాగారంలో డిగ్రీ చదువుతానంటూ తల్లిని ఒప్పించేందుకు శతవిధాలా ప్రయత్నించింది. ఆర్థిక ఇబ్బందులతో చదివించేందుకు తల్లి నిరాకరించింది. అక్క పెళ్లికి చేసిన అప్పులు తీర్చిన తరువాత వచ్చే ఏడాది చదువుకునేందుకు పంపిస్తానంటూ కూతురికి తల్లి నచ్చజెప్పింది. చదువుకు దూరమయ్యాననే బాధతో ఇష్టం లేకపోయినా తల్లితో కలిసి కూలి పనులకు వెళ్ల సాగింది. చదువుకోవాలనే మమకారాన్ని చంపుకోలేక, తల్లి మాటను పాటించలేక సోమవారం సాయంత్రం పురుగు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. బంధువులు గుర్తించి ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నిస్తుండగానే మార్గమధ్యంలో మృతి చెందింది. మృతురాలి తల్లి రత్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


ఆత్మహత్య చేసుకున్న పుష్ప

వివాహిత ఆత్మహత్య

పల్లగుట్ట(చిల్పూర్), న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో వివాహిత ఇస్రం ఎలీషా(35) ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జనగామ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్టలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. పల్లగుట్టకు చెందిన రమేష్ రైల్వేశాఖలో గ్యాంగ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఎలీషా తన ఇంట్లో ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై కరుణాకర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దీనిపై ఎవరూ ఫిర్యాదు చేయలేదన్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

మంగపేట, న్యూస్‌టుడే: తిమ్మంపేటకు చెందిన బోడ భవానీ(16) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని ఎస్సై మహేందర్ మంగళవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. ఈ నెల 12న భవానీ అనారోగ్య కారణాలతో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందింది. మృతురాలి సోదరుడు బొర్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సదా ప్రజా సేవలో..!

ఫిర్యాదుదారులకు సన్నిహిత కేంద్రాలతో స్వాగతం

రూపురేఖలు మారిన పోలీసుస్టేషన్లు

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ నిరంతరం అప్రమత్తంగా ఉండే పోలీసు శాఖలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు మార్పులు వచ్చాయి. వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో చాలా పోలీసు స్టేషన్లు కార్పొరేట్ స్థాయిలో కనిపిస్తున్నాయి. వాటి రూపురేఖలు చాలా వరకు మారాయి. నెలనెలా పోలీసు స్టేషన్ నిర్వహణకు ప్రభుత్వం విడుదల చేస్తోంది. పోలీసు స్టేషన్లకు కావాల్సిన పలు మౌలిక వసతులు, స్టేషనరీ, అవసరం మేరకు ఇతర సామగ్రిని కొనుగోలు చేస్తున్నారు. ఈ నిధులతోనే ప్రతి పోలీసు స్టేషన్ ఆవరణలో సన్నిహిత కేంద్రా(రిసెప్షన్ కౌంటర్)ను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో ఉండే సిబ్బంది ఫిర్యాదుదారులు పోలీసుస్టేషన్‌కు వచ్చినప్పుడు వారికి సహాయం చేస్తారు.



హన్మకొండ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన సన్నిహిత కేంద్రం

ఎలా పని చేస్తాయంటే..

పోలీసు స్టేషన్‌కు ఎవరైన ఫిర్యాదుదారులు వస్తే వారిని సన్నిహిత కేంద్రం వద్ద ఉన్న సిబ్బంది పలకరిస్తారు. వారు వచ్చిన పనిని తెలుసుకుంటారు. దరఖాస్తు రాసేందుకు కలం, కాగితం అందిస్తారు. వారి వద్ద ఉన్న సన్నిహిత పుస్తకంలో బాధితుల వివరాలను రాస్తారు. ముందుగా ఎస్‌హెచ్‌వోకు విషయం తెలియజేస్తారు. తర్వాత బాధితులు చెప్పిన వాటిని పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్తారు. సమస్య తీవ్రతను బట్టి పోలీసులు అవసరమైతే కేసు నమోదు చేస్తారు. సివిల్‌కు సంబంధించిన విషయాలైతే న్యాయస్థానానికి వెళ్లాలని సూచిస్తారు. సన్నిహిత కేంద్రం వద్ద ఫిర్యాదు తీసుకొని రశీదు ఇస్తారు. రశీదులో వివరాలను సైతం పొందుపరుస్తారు. సన్నిహిత కేంద్రాలలో రోజూ ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు సిబ్బంది ఉంటున్నారు. ఈ సమయంలో వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వీకరించి స్టేషన్‌హౌస్ అధికారికి సమాచారమివ్వాలి. సన్నిహిత రిజిస్టార్ కూడా ఉంటుంది. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన సంఘటనలు, ఫిర్యాదులను రిజిస్టార్‌లో నమోదు చేస్తారు. ఇలా నమోదు చేసిన వివరాలను ప్రతి రోజు అంతర్జాలం ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు తెలియజేస్తారు.

స్టేషన్ల నిర్వహణకు నిధులు..

గతంలో పోలీసుస్టేషన్ల నిర్వహణకు ప్రభుత్వం సరిగ్గా నిధులను విడుదల చేయకపోయేది. ఏడాదికి రెండు, మూడు సార్లు మాత్రమే వచ్చేవి. అవి కూడా పూర్తిగా సరిపోకపోవడంతో పోలీసులు ఫిర్యాదు కోసం వచ్చిన బాధితులతో పలు బిల్లుల చెల్లింపులు చేయించేవారు. ప్రస్తుతం ప్రభుత్వం పోలీసుస్టేషన్ గ్రేడ్‌ను బట్టి నెలనెల రూ.25-రూ.75 వేల వరకు నిధులు విడుదల చేస్తోంది. స్టేషన్‌హౌస్ అధికారి వీటి నిర్వహణకు ఖర్చు చేసేందుకు వీలు ఉంటుంది. ఇలా నెలనెలాకు వచ్చిన నిధులతో పోలీసుస్టేషన్లలో ఉన్న సన్నిహిత కేంద్రాలను ఆధునికీకరిస్తున్నారు. పోలీసు స్టేషన్ల లోపల కూడా నిధులను వెచ్చించి మరమ్మతు చేస్తున్నారు. మహిళా సిబ్బందికి అవసరమైన వేచి ఉండే గదులను సైతం నిర్మిస్తున్నారు. గతంలో కంటే ప్రస్తుతం పోలీసు స్టేషన్లకు వచ్చే బాధితుల సంఖ్య బాగా పెరిగింది. ఫిర్యాదులు కూడా చాలా వరకు వస్తున్నాయి. పలువురు బాధితులు సన్నిహిత కేంద్రం వద్దకు వచ్చి పోలీసు అధికారుల వివరాలను సైతం తెసుకుంటున్నారు.

పెరిగిన జవాబుదారీతనం..

పోలీసుశాఖ ద్వారా సమాజంలోని ప్రజలకు మెరుగైన సేవలను అందించి వారిపై నమ్మకంతో ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్నేహపూర్వక పోలీసింగ్‌ను ప్రవేశపెట్టింది. గతంలో పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలంటే భయపడేవారు. ప్రస్తుతం ప్రతి విషయంలో బాధితులు ముందుగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తున్నారు. బాధితులకు కూడా పోలీసు అధికారులు అందుబాటులో ఉంటున్నారు. వారి సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించేందుకు సలహాలు, సూచనలను సైతం ఇస్తున్నారు. పలువురు బాధితులు సన్నిహిత కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులలో జవాబుదారీతనం పెరిగిందని ప్రజలు అంటున్నారు.

కారు, మోటారు సైకిల్ ఢీ: ఒకరికి తీవ్రగాయాలు


కొమ్మాల(గీసుకొండ), న్యూస్‌టుడే: వరంగల్- నర్సంపేట ప్రధాన రహదారిలోని గీసుకొండ మండలం కొమ్మాల, గిర్నిబావి గ్రామాల మధ్య మంగళవారం సాయంత్రం కారు, మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటనలో దుగ్గొండి మండలం మధిర గ్రామానికి చెందిన లోగటి రాజు అనే వ్యక్తికి తీవ్రంగా గాయాలయ్యాయి. గ్రామస్థుల కథనం ప్రకారం.. మధిరకు చెందిన రాజు వరంగల్ నుంచి గిర్నిబాయి వైపు వెళుతూ నర్సంపేట వైపు వెళుతున్న బస్సును కొమ్మాల వద్ద అధిగమించగోయాడు. ఈ క్రమంలో ఎదురుగా వచ్చిన నర్సంపేటకు చెందిన దాసరి నర్సింగరావు కారు మోటార్ సైకిల్ ఢీకొన్నాయి. ఈ సంఘటనలో రాజు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

హసన్‌పర్తి, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనగా ఓ యువకుడు మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం సిద్దాపూర్ శివారులో చోటుచేసుకుంది. హసన్‌పర్తి సీఐ పుల్యాల కిషన్ కథనం ప్రకారం.. దామెర మండలం కోగిల్వాయికి చెందిన మచ్చ రాజకొమురు తల్లి ఆరోగ్యం బాగాలేకపోవడంతో ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమెను చూసేందుకు రాజకొమురు తన కుమారుడైన మచ్చ అజయ్(23)తో కలిసి గ్రామం నుంచి ద్విచక్రవాహనంపై ఎంజీఎం ఆసుపత్రికి బయలుదేరారు. ఈ క్రమంలో సిద్దాపూర్ శివారుకు చేరుకున్న వీరి ద్విచక్ర వాహనాన్ని మల్లారెడ్డిపల్లికి చెందిన సాంబయ్య ద్విచక్రవాహనంపై వచ్చి ఢీకొట్టాడు. ఈ ఘటనలో తలకు తీవ్రగాయాలైన అజయ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి రాజకొమురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

విద్యుదాఘాతంతో పాఠశాల బస్సు డ్రైవర్ మృతి

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో ప్రైవేట్ పాఠశాల బస్సు డ్రైవర్ మృతి చెందిన సంఘటన మంగళవారం తొర్రూరులో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేటకు చెందిన మొగులగాని రమేష్ (42) తొర్రూరులోని ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు డ్రైవర్‌గా ఎనిమిదేళ్లుగా పని చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాలను నిర్వహించారు. రిక్షా కాలనీ సమీపంలోని గురుకుల పాఠశాల విద్యార్థులను అక్కడికి తీసుకొచ్చేందుకు రమేష్ బస్సులో వెళ్తున్నారు. తోటి డ్రైవర్ బస్సును నడుపుతుండగా రమేష్ బస్సులో కూర్చున్నారు. ఎంపీడీవో కార్యాలయ సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించేందుకు బస్సును వెనక్కి తీస్తుండగా పైనున్న విద్యుత్తు తీగలు బస్సును తాకాయి. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇది గమనించని రమేష్ కిందికి దిగడంతో విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రాథమిక చికిత్స చేయించారు. అక్కడి నుంచి 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రమేష్ మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై రమణమూర్తి తెలిపారు.


రమేష్ (పాతచిత్రం)

న్యాయం చేయాలంటూ బాధితుల ఆందోళన

తమకు న్యాయం చేయాలంటూ మంగళవారం రాత్రి ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్ రమేష్ బంధువులు అంబేద్కర్ కూడలిలో ధర్నా చేశారు. నర్సింహులపేటకు చెందిన వారు రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. సీఐ చేరాలు, నెల్లికుదురు, దంతాలపల్లి, పెద్దవంగర ఎస్సైలు అక్కడికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. రమేశ్ మృతదేహాన్ని నాంచారిమడూరు సమీపంలో అడ్డుకున్నారు. పాఠశాల యాజమాన్యం తమకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

గోడపై నుంచి పడి విద్యార్థికి గాయాలు

రాయపర్తి, న్యూస్‌టుడే: జెండా పండుగలో అపశ్రుతి చోటుచేసుకుంది. జెండాను కట్టేందుకు గోడపైకి ఎక్కిన విద్యార్థి కింద పడిపోవడంతో చేయి విరిగిన సంఘటన రాయపర్తిలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానిక హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా కాగితాలు కట్టేందుకు నాలుగో తరగతి చదువుతున్న సిద్ధూ అనే విద్యార్థిని గోడపైకి ఎక్కించారు. విద్యార్థి జారిపడిపోవడంతో చేయి విరిగింది. అతన్ని వర్ధన్నపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజయ్య మాట్లాడుతూ కోతులు రావడంతో విద్యార్థి భయపడి కిందపడిపోయాడన్నారు. వైద్య ఖర్చులన్నింటినీ తామే భరించి నయం చేయించనున్నట్లు తెలిపారు.

వేట ఆగలె..!



- ✪ యథేచ్ఛగా వన్యప్రాణుల వధ
- ✪ తాజాగా మంగపేటలో దుప్పిమాంసాన్ని విడిచివెళ్లిన వేటగాళ్లు
- ✪ ప్రశ్నార్థకంగా మారిన జంతువుల మనుగడ

జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడవులకు పెట్టింది పేరు. జిల్లాలో 75 శాతం మేర అడవులు విస్తరించి ఉన్నాయి. గోదావరి తీర ప్రాంతంలోని ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర రాష్ట్రాల సరిహద్దుల్లో దట్టమైన అడవులుండటంతో వన్యప్రాణులు ఎంతో ఆహ్లాదాన్ని పొందుతుంటాయి. వీటి సంరక్షణ కోసం అటవీశాఖ చేపడుతున్న చర్యలు వాటి ప్రాణాలను మాత్రం రక్షించలేకపోతున్నాయి. అటవీ జీవాలకు రక్షణ లేకుండా పోతోంది. వేటగాళ్ల ఉచ్చులో పడి వన్యప్రాణులు విగతజీవులుగా మారుతున్నాయి. మహదేవ్‌పూర్ అడవుల్లో జింకల వేట రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటన జిల్లా వాసులు మరవకముందే వేటగాళ్లు వారి పని వారు చేసుకుంటూ పోతున్నారు. మూడు రోజుల క్రితం జిల్లాలోని మంగపేట కమలాపురం వద్ద గుర్తుతెలియని వ్యక్తులు దుప్పి మాంసాన్ని విడిచిపెట్టి పారిపోయారు. అంటే గుట్టు చప్పుడు కాకుండా అడవుల్లో తరచూ వేట కొనసాగుతూనే ఉంది.

వేటాడుతూ.. మాంసాన్ని విక్రయిస్తూ..

మహదేవ్‌పూర్, పలిమెల, భూపాలపల్లి, మహాముత్తారం, తాడ్వాయి, కన్నాయిగూడెం, ఏటూరునాగారం, వెంకటపురం, గోవిందరావుపేట, మంగపేట, తదితర మండలాల్లో ఎక్కువశాతం అడవులు విస్తరించి ఉన్నాయి. ఈ ప్రాంతాల్లోనే వేటగాళ్లు రాత్రి పూట వేటసాగిస్తున్నారు. జింకలు, దుప్పులు, కొండగొర్రె, కుందేళ్లు, ఉడుములు, అడవి పందులు, మెకాలు తదితర జంతువులు వేటగాళ్ల చేతుల్లో బలవుతున్నాయి. జీవాలను హతమార్చి హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ తదితర పట్టణాలకు తరలించి వాటి మాంసాన్ని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. వన్యప్రాణుల మాంసానికి పట్టణాల్లో గిరాకీ ఎక్కువే. దుప్పి, కొండగొర్రెల కిలో మాంసం రూ. 400 నుంచి 600 వరకు ఉంటోంది. కుందేలుకు రూ. 800 నుంచి రూ. వెయ్యి వరకు పలుకుతుంది. అడవి పందుల మాంసానికి సైతం డిమాండు ఉంటుంది.

వేటాడే తీరిది...

వేటగాళ్లు వన్యప్రాణులను వివిధ పద్ధతుల్లో వేటాడుతుంటారు. ఎవరికీ అనుమానం రాకుండా రాత్రి పది గంటల తర్వాతే పని ప్రారంభిస్తారు. నీటి వసతులు ఉన్న చోట, వాగులు, కాలువల సమీపంలో ఉచ్చులను అమరుస్తుంటారు. కనిపించిన జంతువులను ఆ ఉచ్చుల వైపు వెళ్లే విధంగా చేస్తారు. అలా వచ్చిన జంతువులు ఉచ్చుల్లో చిక్కుకుంటాయి. దుప్పులు, కుందేళ్లను టార్చ్‌లైట్ల సహాయంతో పట్టుకుంటున్నారు. వెలుగును వాటి కళ్లల్లో పడేట్లు చేస్తే.. వాటికి కళ్లు కనిపించవు. ఇదే అదునుగా భావించి పట్టుకుంటారు. అడవి పందులను నాటు బాంబులతో హతమారుస్తుంటారు. నాటుబాంబులకు ఏదైనా తినే పదార్థాన్ని పూసి.. అడవుల్లో పడేస్తారు. తినే పదార్థం వాసనకు పందులు వాటిని కొరకుతాయి. ఈక్రమంలో బాంబులు పేలి పందులు చనిపోతాయి. అదేవిధంగా ఇక విద్యుత్తు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో తీగలను అమర్చి.. చంపుతున్నారు. అలాగే కత్తులు, బరిసెలు, తుపాకులతో వేటాడుతున్నారు.



ఇటీవల మంగపేట మండలం కమలాపురంలో వేటగాళ్లు విడిచిపెట్టి వెళ్లిన దుప్పిమాంసంతో అటవీశాఖ అధికారులు

అధికారుల అండతోనే..

స్థానికుల, అటవీ అధికారుల అండతోనే వన్యప్రాణుల వేట జరుగుతోందనే ఆరోపణలున్నాయి. గత మార్చిలో మహదేవ్‌పూర్‌లో జరిగిన ఘటన స్థానికుల అండతోనే జరిగినట్లు బహిర్గతమైంది. హైదరాబాద్ లాంటి పట్టణాల నుంచి సరదా కోసం సైతం వేటాడటానికి వస్తుంటారు. అటవీ సంపదను సంరక్షించాల్సిన కొందరు అధికారులు కూడా వేటగాళ్లతో చేతులు కలిపి వారికి సహకరిస్తున్నారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు వేటాడే ప్రాంతాలు, వేటగాళ్లు తెలిసినా పట్టించుకోరనే ఆరోపణలున్నాయి. వేటను అరికట్టడంలో అధికారులు విఫలమవుతున్నారు. తరచూ ఏదో ఓ చోట ఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయి.

ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు

- నాలుగు రోజుల క్రితం జిల్లాలోని మంగపేట కమలాపురం వద్ద గుర్తుతెలియని వ్యక్తులు దుప్పి మాంసాన్ని విడిచిపెట్టి పారిపోయారు. ద్విచక్రవాహనంపై ఏటూరునాగారం నుంచి మంగపేట మండలం వైపు తీసుకువస్తుండగా కమలాపురం ప్రభుత్వ పాఠశాల సమీపంలో స్పీడు బ్రేకరు వద్ద దుప్పిమాంసం కిందపడిపోయింది.
- వారం రోజుల క్రితం ఏటూరునాగారం మండలం ఐలపురానికి చెందిన ఐదుగురు వేటగాళ్లు తాడ్వాయి మండలం ఊరట్టం వద్ద దుప్పి మాంసంతో పట్టుబడ్డారు. అటవీ అధికారులు వారిపై కేసులు నమోదు చేశారు.
- నెల రోజుల క్రితం తాడ్వాయి రేంజి పరిధిలోని చిన్నబోయినపల్లి అటవీ ప్రాంతంలో దుప్పి మాంసాన్ని విక్రయిస్తుండగా అటవీ అధికారులు పట్టుకొన్నారు.

వైద్యులు లేని ఆరోగ్యకేంద్రం ఎందుకు?

మాజీ ఎమ్మెల్యే సీతక్క



తాళం వేసి ఉన్న ఆరోగ్యకేంద్రం ముందు మాజీ ఎమ్మెల్యే సీతక్క

తాడ్వాయి, న్యూస్‌టుడే: ఏజెన్సీలో వైద్యాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే సీతక్క ఆరోపించారు. జయశంకర్ జిల్లా తాడ్వాయి మండలం కాటాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మంగళవారం ఉదయం సీతక్క స్థానిక నాయకులతో కల్సి సందర్శించారు. ఆ సమయంలో ఆరోగ్యకేంద్రానికి తాళం వేసి ఉండటంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతక్క విలేకరులతో మాట్లాడారు. ఏజెన్సీలోని పల్లెల్లో ప్రజలు మలేరియ తదితర వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యకేంద్రాలు, ఉపకేంద్రాలలో సరిపడా సిబ్బందిని నియమించడం గానీ, మందులను సమకూర్చడం గానీ చేయడం లేదన్నారు. ఇందుకు ఉదాహరణ రూ. 40 లక్షలతో కాటాపురంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రమేనన్నారు. నాలుగేళ్లక్రితం ప్రారంభమైన ఈ ఆరోగ్యకేంద్రానికి ఇప్పటి వరకు వైద్యులను నియమించలేదని, మందులను సమకూర్చడం లేదని, దీనిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. సీతక్క వెంట తెదేపా మండల అధ్యక్షుడు బుర్రి శంకర్, తెలుగుయువత జిల్లా అధికారప్రతినిధి కొండూరు నరేష్, కోఆప్షన్ సభ్యుడు నూర్‌అహ్మద్, నాయకులు రాజు, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

రామప్పలో కలెక్టర్ విందు



హరిత హోటల్‌లో కలెక్టర్ మురళి, ఎస్పీ భాస్కరన్, డీఎఫ్‌వో రవికిరణ్, ఏఎస్పీ రాహుల్‌హెగ్డే, జేసీ అమయ్‌కుమార్, ఇంటాక్ కన్వీనర్ పాండురంగారావు తదితరులు

వెంకటాపూర్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగే ఎట్ హోమ్ కార్యక్రమాన్ని మంగళవారం జయశంకర్ జిల్లా కలెక్టర్ మురళి రామప్ప హరితహోటల్‌లో ఏర్పాటు చేశారు. జేసీ అమయ్‌కుమార్, ఎస్పీ భాస్కరన్, డీఎఫ్‌వో రవికిరణ్, ఏటూరునాగారం ఏఎస్పీ రాహుల్‌హెగ్డే, ములుగు సబ్‌కలెక్టర్ గౌతమ్, ఇంటాక్ కన్వీనర్ పాండురంగారావు, జెన్‌కో సీఈవో మంగేష్‌కుమార్, ములుగు సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా, ములుగు డీఎస్పీ దక్షిణామూర్తి, సీఐ సాయిరమణ జిల్లా అధికారులు వచ్చారు.

ఆలయ అభివృద్ధికి సహకరించాలి

ఓబుల్‌కేశ్వాపూర్(జనగామ రూరల్), న్యూస్‌టుడే: ప్రజల్లో భక్తి భావం, విలువలు పెంపొందించే దేవాలయాలను అభివృద్ధి చేసి, పర్యాటక ప్రాంతాలుగా మార్చడం ద్వారా పలువురికి జీవనోపాధి కల్గుతుందని, ఇందుకోసం ఓబుల్‌కేశ్వాపూర్‌లో నిర్మించిన ఆలయ అభివృద్ధికి సహకారమందించాలని రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం... శాసన మండలి విప్ బి.వెంకటేశ్వర్లు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని కోరారు. జనగామ మండలం ఓబుల్‌కేశ్వాపూర్ నూతనంగా నిర్మించిన పద్మావతి గోదాదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి విగ్రహా ప్రతిష్ఠాపన మహోత్సవములు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతిష్ఠోత్సవాల్లో భాగంగా మంగళవారం యాగశాల ప్రవేశం, ద్వార తోరణ పూజ, చతుస్థానార్చన, మూలకుంభ ఆరాధన, వాస్తు హోమం, వరి అగ్నికరణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు బి.వెంకటేశ్వర్లు, ముత్తిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఆలయ నిర్మాణాన్ని, టీటీడీ నుంచి తెప్పించిన పంచలోహ, రాతి విగ్రహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బుర్రా వెంకటేశం మాట్లాడుతూ యాదాద్రి, కొలనుపాక, పెంబర్తి, కొమురవెల్లి, సిద్దులగుట్ట, ఓబుల్‌కేశ్వాపూర్ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని భక్తులు, పర్యాటకులు దర్శించుకునేలా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. ఇందుకు తమ వంతు పూర్తి సహకారమందించాలని విప్, ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహాన్నదానం నిర్వహించారు. వేద పండితుడు కందాళ శ్రీనివాసచార్యులు, సర్పంచి ధర్మ జయప్రకాష్ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ బడికె ఇందిర, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



విగ్రహాలను పరిశీలిస్తున్న విప్ వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, వెంకటేశం



ముఖ్యమైన తేదీలు

★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: 31 ఆగస్టు
★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: 2 సెప్టెంబరు
★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేదీ: 11 సెప్టెంబరు
★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

ప్రతిభ

ఉద్యోగాలు

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ మొత్తం ఖాళీలు: 3562
★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీలేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్స్), ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్ష విధానం:
★ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.
★ మెయిన్ ఎగ్జామినేషన్: రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.
★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.
★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.
★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15
★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేదీ: 5 సెప్టెంబరు
వెబ్‌సైట్: www.ibps.in

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యుమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

* మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)
* అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్
* ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీటెక్/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.
★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ సైన్స్/ హ్యుమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీజీడీబీఎం తోపాటు పీహెచ్‌డీ అవసరం.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: 11 సెప్టెంబరు
వెబ్‌సైట్: nitrkl.ac.in

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మొత్తం ఖాళీలు: 15.
★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.
★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).
★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.
★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).
★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.
★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.
★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).
★ మెస్ సూపర్‌వైజర్ - 1.
★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 29 సెప్టెంబరు
★ వెబ్‌సైట్: uohyd.ac.in

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ పోస్టు పేరు: అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్
★ ఖాళీలు: 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).
★ అర్హత: ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.
★ వయసు: 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్ష విధానం: టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.
★ టైర్ – 1: ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.
★ టైర్ – 2: డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.
★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: 2 సెప్టెంబరు
★ వెబ్‌సైట్: www.mha.nic.in

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.
★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).
★ స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).
★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.
★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.
★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).
★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు.
★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేదీ: 31 ఆగస్టు
★ వెబ్‌సైట్: www.upsconline.nic.in

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20
★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5
★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2
★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.
★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు

★ వెబ్‌సైట్: www.ongcindia.com

Mail your feedback to
pratibhadesk@eenadu.net

ప్రవేశాలు

యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ అర్హత: హ్యుమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.
★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.
★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.
★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.
★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు
★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
★ పరీక్ష తేదీ: 5 నవంబరు

★ చివరి తేదీ: 11 సెప్టెంబరు
వెబ్‌సైట్: cbsenet.nic.in

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ ఖాళీలు: సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.
★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.
★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేదీ: 22 సెప్టెంబరు
★ వెబ్‌సైట్: www.itbpolice.nic.in

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$
4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7
4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?

1) 12 2) 19 3) 15
4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?

1) 66 2) 62.5 3) 64
4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?

1) 132 2) 124 3) 134
4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. 465.84 + 764.86 – 211.99 = ?

1) 1100 2) 1080 3) 1000
4) 1020 5) 1060

72. 149.9% of 149.9 + 149.9 = ?

1) 375 2) 400 3) 350
4) 425 5) 450

73. $3001 \times 749 \div 1001 - 1399 = ?$

1) 650 2) 700 3) 950
4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$

1) 50 2) 90 3) 40
4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$

1) 140 2) 120 3) 60
4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?

1) Rs.3,600 2) Rs.4,000
3) Rs.3,500 4) Rs.3,800
5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?

1) 68 2) 72 3) 56
4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?

1) 60 2) 120 3) 90
4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the largest and the smallest angles of the quadrilateral?

1) 120° 2) 90° 3) 110°
4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?

1) 156 2) 68 3) 58
4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. A ≤ R ≤ N = G ≥ T > S

Conclusions

I. A < S: Not True
II. A = S: Not True

(2-3):

C > R ≤ E = T
R < Y; U ≥ E
C > R < Y
Y > R ≤ E ≤ U
C > R ≤ E = T ≤ U

2. Conclusions

I. C > Y: Not True
II. U ≥ Y: Not True

3. Conclusions

I. U ≥ R: True
II. T ≤ U: True

(4 – 5):

P ≥ R = B ≤ S
C ≤ B > Z
P ≥ R = B > Z
Z < R = B ≤ S
C ≤ B ≤ S

4. Conclusions

I. Z = P: Not True
II. S ≤ Z: Not True

5. Conclusions

I. C < S: Not True II. C = S: Not True

C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.

$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$
$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$
$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$
$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$
$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.

$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.
9. C lives immediately above D's floor.
10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.
12. Harsh likes Pointer pen.
13. Harsh likes Fastrack watch.
14. Harsh likes Swift car.
15. Veena likes Titan watch.
16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.

Therefore, it is possible to send different types of letters on the same subject.

17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.
18. Clearly, both the assumptions are implicit in the statement.
19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.

From statement I:

Leap Year between 2005 and 2011 was 2008.

From statement II:

2012 - 4 = 2008 and 2008 was a Leap year.

20. From statement I:

Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

(21-25):

Q R T X U P W V S
Left ↑ ↑ ↑ ↑ ↑ ↑ ↑ ↑ ↑ Right

21. V sits seventh to the right of Q.
22. Q and S are seated at two extreme ends of the line.
23. Three persons - T, X and U - are seated between R and P.
24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.
25. Seventh from the left ⇒ W

Fifth from the right ⇒ U

P sits exactly between U and W.

(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday – 1 = Wednesday.

N attended Seminar on Saturday and Saturday – 1 = Friday.

Q attended Seminar on Sunday and Sunday – 1 = Saturday.

S attended Seminar on Wednesday and Wednesday – 1 =Tuesday.


M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.

27. N attended Seminar in Madrid on Saturday.
28. P attended Seminar in Seoul on Friday.
29. The combination Thursday - O - Paris is correct.
30. R attended Seminar in New York on Monday.

M attended Seminar exactly between R and S.

P attended Seminar in Seoul on Friday.

31. The inference is definitely false. An example cannot support the inference.
32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.
33. Clearly, the inference is definitely true.
34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.
35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.
36.



I. ✔✕ II. ✕✔

Either I or II follows.

(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)

హాయ్! బుజ్జీ!!



ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి

– అబ్రహం లింకన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

నవ్వుల జల్లులు!



తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?

రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- వాడపర్తి నవచరణ రాయుడు, గొల్లలవలస



తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?

వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట

ఒకే ప్రశ్న



'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?

ష్‌ష్‌ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!

'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలిసిమెలిసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్తర్న్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

గణ గణ గణ

ఏంటీ గంట మోత అనకండేం. ఎందుకంటే ఈ గంటకీ మోత మోగేటంత చరిత్ర ఉందండోయ్! అదేంటో తెలుసుకోవాలంటే తెచ్చేసుకోండి..



గబగబా అనండి!

- SANJEEV'S SIXTH SHEEP IS SICK
- DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

చిలిపి ప్రశ్న

వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ప్రశ్న: **మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?**

- కె. లావణ్య, కూచిపూడి

ఎందుకు? ఏమిటి? ఎలా?

జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినా భావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.


మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.


	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	



బొమ్మలో ఉన్నవే


బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

W



మొత్తం ఎన్ని?

ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?



జవాబులు: **బొమ్మలో ఉన్నవే:** Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి **చిలిపి ప్రశ్న:** టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16

సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

వైద్యం వికటించిందని..
ఆసుపత్రి ముందు బంధువుల ఆందోళన

రామన్నపేట, న్యూస్‌టుడే: ఆరేళ్ల బాలునికి అందించిన వైద్యం వికటించి చిన్నారి కోమాలోకి వెళ్లాడని ఆరోపిస్తూ వరంగల్ మహా నగరంలోని ఓ ఆసుపత్రి ముందు బంధువులు ఆందోళనకు దిగారు. ఈ విషయం తెలుసుకుని మట్టెవాడ సీఐ రవికుమార్ రంగంలోకి దిగి ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి వివాదం సద్దుమణిగేలా చేశారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. జనగామ జిల్లా ఎర్రగుంట పెద్దపాడు తండాకు చెందిన రవి, ప్రమీల దంపతుల ఆరేళ్ల కుమారుడు ఈనెల 9వ తేదీన చెట్టుపై నుంచి పడడంతో చేయి విరిగింది. మెరుగైన వైద్యం కోసం వరంగల్ రామ్ లక్ష్మణ్ థియేటర్ సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. సోమవారం బాలుని చేయికి శస్త్రచికిత్స చేశారు. ఇదే క్రమంలో బాలుని ఆరోగ్యం విషమించడంతో వెంటనే హన్మకొండలోని మరో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. శస్త్రచికిత్స చేయడంలో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, అందుకే బాలుడు కోమాలోకి వెళ్లాడని ఆరోపిస్తూ బంధువులు మంగళవారం ఆసుపత్రి ముందు ధర్నాకు దిగారు. ఆస్పత్రి యాజమాన్యం ఫిర్యాదుతో మట్టెవాడ సీఐ రవికుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని గొడవ పెద్దది కాకుండా చర్యలు తీసుకున్నారు. వైద్యం వికటించడం వల్లే బాబు కోమాలోకి వెళ్లాడని చిన్నారి తండ్రి రవి ఆరోపించారు. సీఐ ఆసుపత్రి యాజమాన్యంతో చర్చలు జరిపి ఆందోళన విరమించేలా చేశారు.

అధిక జ్వరం వల్లే.. –డాక్టర్ సుధీర్, బాలాజీ ఆసుపత్రి

ఆరేళ్ల బాలునికి చేయి విరిగిందని నాలుగు రోజుల క్రితం ఆస్పత్రికి తీసుకొచ్చారు. అప్పటికే బాలునికి తీవ్రమైన జ్వరం ఉంది. సోమవారం చేతికి శస్త్రచికిత్స చేస్తుండగా బాలుడి ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో హన్మకొండలోని మరో ప్రైవేటు ఆసుపత్రికి తరలించాం. వైద్యం వికటించడం వల్లే బాలుడు కోమాలోకి వెళ్లాడనడం సరికాదు. జ్వరం తీవ్రత ఒకేసారి పెరగడంతో ఇలా జరిగింది. ఇందులో మా తప్పేమీ లేదు.



ఆసుపత్రి ముందు ఆందోళన చేస్తున్న బాలుని బంధువులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన**, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు**: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహావిష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా**: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి'**: మసాలా వంటలు **'చికెన్ పన్నీర్ కర్రీ'**, **'ప్రాన్స్–65'**, కారం కారంగా **'పెప్పర్‌ఫిష్'**, చెఫ్స్ స్పెషల్ **'రాజస్థానిమటన్‌కర్రీ'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **ఎక్స్‌ట్రా జబర్దస్త్** (రిపీట్), 05-30: **ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం** (రిపీట్), 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్).

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతి చినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **ఢీ 10**: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ **డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)**
★ **యోగమంత్ర** (ఉ.7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ **గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)**
★ **అమృతం** (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
★ **హెల్దీ & టేస్టీ** – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)
★ **ఆరోగ్యమస్తు** (ఉ.09:00, 10:30, మ.3:00, రా. 09:00)
★ **జీవనరేఖ – విమెన్స్ హెల్త్** (ఉ.9:30, సా. 4:00)
★ **బాడీ మైండ్ & సోల్– అంతరంగం** (ఉ.10:00)
★ **విహారి** (మ.12:00, సా.6:30, రా. 10:00)
★ **హెల్దీ డయాబెటిక్** (మ.1:30)
★ **జీవనరేఖ చైల్డ్ కేర్** - (మ.2:00, రా. 7:00)
★ **బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం** (మ.2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాటీ్న: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శభాష్ సూరి(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు –** హెల్తీ పౌడర్ విత్ బనానా, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ –** మ్యాంగో సలాడ్, **ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్** - పెసర కట్టు, బెండకాయ వేపుడు, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - గోవన్ సోరక్ కర్రీ - గోవన్ క్యూసైన్, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ –** మాక్రోనీ చీజ్ బాల్స్, **మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్** - ఫిష్ కలీయ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ఫ్రైడ్ బట్టర్ చికెన్, **మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వ్యావర్స్ స్పెషల్) –** మస్టర్డ్ చికెన్ స్క్వ్యావర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, **మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - తోటకూర గారెలు, **మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ –** స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, **సా.5.15: స్నాక్స్ –** వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: **శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: **తులసి,** 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: **లౌక్యం.**

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: **దొంగాట, మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: **జ్యోతి లక్ష్మి,** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **స్నేహమంటే ఇదేరా,** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **ఒక్కడు,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: **కృష్ణగాడి వీర ప్రేమ గాథ.**

ఉదయం: 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్ : బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, మధ్యాహ్నం: 01-59 ఎస్కేప్ టు విక్టరి, **సాయంత్రం:** 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, **రాత్రి:** 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.

బెట్టలో మొక్కజొన్న సంరక్షణ



ఎండిపోతున్న మొక్కజొన్న

వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందున మొక్కజొన్న ఎండుతోంది. పలు రకాల వ్యాధులు సోకుతున్నాయి. మొక్కజొన్న సంరక్షణకు పాటించాల్సిన మెలకువలను మండల వ్యవసాయ అధికారి మాలతి సూచించారు.

వర్షాభావం వల్ల తేలిక నేలల్లో విత్తిన మొక్కజొన్న చేలలో ఆకులు ముడుచుకుంటున్నాయి. మొక్కలను కాపాడేందుకు.. లీటరు నీటికి 5 గ్రా. మల్టి-'కె' గానీ 20 గ్రాముల యూరియా గానీ కలిపి పిచికారి చేసుకోవాలి. దీంతో మొక్కజొన్న బెట్టను కొంతవరకు తట్టుకోగలుగుతుంది. ఈ విధానంతో కొన్ని రోజుల వరకు వర్షాభావ పరిస్థితులను అధిగమించే అవకాశం ఉంది.

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మొక్కజొన్నను కాండంతొలిచే పురుగు ఆశిస్తుంది. దీంతో పంట నష్టపోయే ప్రమాదం ఉంది. వీటి పిల్లపురుగులు ఆకుల పైనుండే పత్రహరితాన్ని తింటాయి. తర్వాత ముడుచుకుని ఉన్న ఆకు ద్వారా కాండంలోపలికి చేరతాయి. ఈ ఆకులు విచ్చుకున్న తర్వాత పొడవాటి చిల్లులు లేదా చిన్న రంధ్రాలు ఆకులపై ఏర్పడతాయి. ఈ పురుగులు పెద్దవై పెరిగే అంకురాన్ని తినడం వల్ల మొగి ఎండిపోతుంది. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు 3 కిలోల చొప్పున మొక్కల సుడిలో వేయాలి లేదా మోనోక్రోటోఫాస్ ఎకరాకు 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పైరుపై పిచికారి చేయాలి. – న్యూస్‌టుడే, శివ్వంపేట

పశుపోషణలో పచ్చిమేతల ప్రాధాన్యం

రోజుకు ఒక పాడి పశువుకు 30-40 కిలోలు, సంవత్సరానికి 11-13 మెట్రిక్ టన్నుల పచ్చిమేత అవసరమవుతుంది. నీటి వసతిగల ఎకరా భూమిలో పండించిన పచ్చిమేత 5-6 పశువుల పోషణకు సరిపోతుంది. పశుగ్రాసాలను సాగు చేయడం వలన సంవత్సరం పొడవునా పచ్చిమేత లభ్యమవడమే కాక దాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

పాల ఉత్పత్తి సామర్థ్యం.. జన్యుపరంగా మేలైన జాతితో పాటు 60 శాతం వరకు మేపుపై ఆధారపడి ఉంటుంది. పోషక విలువలతో కూడిన పశుగ్రాసాన్ని పశువుకు అందిస్తే అధిక పాల దిగుబడులు వస్తాయనిపొందవచ్చునని చెప్పారు.

పచ్చిమేత ప్రాముఖ్యత: పశుగ్రాసాల్లో పశువుకు కావలసిన విటమిన్-ఎ, విటమిన్-ఇ, కాల్షియం, భాస్వరం లాంటి ఖనిజ లవణాలు, కొవ్వు పదార్థాలు, పిండి పదార్థాలు, మాంసకృత్తులు సమృద్ధిగా లభ్యమవుతాయి. పశువులకు మంచి పోషక విలువలు కలిగిన పశుగ్రాసాలను మేపటం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొంది ఆరోగ్యంగా ఉంటూ వ్యాధుల బారిన పడవు. పాల ఉత్పత్తి 20-25 శాతం వరకు పెరుగుతుంది. దీంతో రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయి. పునరుత్పత్తి సామర్థ్యం సక్రమంగా ఉంటుంది. పశువులు సకాలంలో ఎదకు వచ్చి చూలు కడతాయి. ఈతల మధ్య వ్యవధి తగ్గుతుంది. సంవత్సరానికి ఒక లేగదూడ, 10 నెలలు పాలు పొందే అవకాశముంటుంది. ఈనిన పశువులు 90 రోజులలో ఎదకు వచ్చి చూడి కడతాయి. లేగదూడలు రోజుకు 500 గ్రాముల చొప్పున బరువు పెరుగుతాయి. పడ్డలు, పెయ్యలు త్వరగా పెరిగి ఎదకు వచ్చి చూలు కడతాయి. పశువులు ఆరోగ్యంగా, బలిష్టంగా ఉండి చక్కటి పని సామర్థ్యం కలిగి ఉంటాయి.

పచ్చిమేత రకాలు

ధాన్యపు జాతి: జొన్న, సజ్జ, మొక్కజొన్న, హైబ్రిడ్ నేపియర్, పారాగడ్డి, ఏపీబీయన్-1, ఏపీబీయన్-2, కో-3, కో-4.

కాయజాతి: పిల్లిపెసర, జనుము, అలసంద, లూసర్న్, బర్సీమ్, హెడ్జ్‌లూసర్న్, సిరాట్రో, స్టైలోలు ప్రధానమైనవి.

పశుగ్రాసంగా ఉపయోగపడే చెట్లు: సుబాబుల్, ఆవిశ, దిరిసెన, రావి, మర్రి, నల్లతుమ్మ మొదలైనవి. ఈ చెట్ల ఆకులు పశువులకు పుష్టికరమైన ఆహారం సమకూరుస్తాయి. పచ్చిమేత కొరతగా ఉన్నప్పుడు ఆకులను ఎండుమేతలో కలిపి పెడితే పాల దిగుబడి తగ్గదు.

నిల్వ చేసుకోవడం: పచ్చిమేతను ఎండపెట్టి కుప్ప వేసుకొని నిల్వ చేసుకోవచ్చు. పాతర వేసి మాగుడు గడ్డిగా నిల్వ చేసుకోవచ్చు.

పచ్చిమేతల సాగు: పశుగ్రాసాల్ని వర్షాకాలంలో అనువైన సమయంలో పెద్దఎత్తున సాగు చేసి 'హే'రూపంలో గాని, సైలేజి రూపంలో గాని నిల్వ చేసుకుని పశుగ్రాసం కొరత సమయంలో వాడుకునే వీలుంటుంది.

పచ్చిమేత వాడే విధానం: పచ్చిమేతను చాఫ్‌కట్టర్‌తో గాని కొడవలితో గాని 1 అంగుళం సైజు ముక్కలుగా కత్తిరించి మేపాలి. ముక్కలు చేసిన పశుగ్రాసాన్ని పశువులు ఇష్టంగా, పూర్తిగా తింటాయి. వృథా కాదు. పచ్చిమేతలో భాగంగా ధాన్యపుజాతి గ్రాసాల్ని కలిపి మేపితే పాల దిగుబడులు పెరుగుతాయి.

జాగ్రత్తలు: విత్తిన 15 రోజుల్లోపు జొన్నజాతి పశుగ్రాసాలను, వాడిపోయిన, పూర్తిగా ఎదగని లేత గడ్డిని పశువులకు మేపకూడదు. ఈ గ్రాసాన్ని తిన్న పశువులు నోటి, ముక్కు నుండి స్రావాలతో, అపస్మారక స్థితిలోకి పోయి చనిపోతాయి.

ఏ1 గ్రేడ్ రైల్వేస్టేషన్..

ఏది ఎక్కడుందో తెలియక పరేషాన్..!

☛ వరంగల్ రైల్వేస్టేషన్‌లో కానరాని సూచిక బోర్డులు ☛ వృద్ధులు.. వికలాంగులకు తప్పని ఇబ్బందులు



వరంగల్ రైల్వేస్టేషన్

రైల్వేస్టేషన్ (శివనగర్), న్యూస్‌టుడే: వరంగల్ రైల్వేస్టేషన్‌కు కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఏ1 గ్రేడ్ కేటాయించింది. ప్రయాణికులకు సేవలు, కల్పిస్తున్న సౌకర్యాలు, సరకు, ప్రయాణికుల రవాణా అంశాల్లో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఐఆర్‌సీటీసీ అధికారులు నిర్వహించిన సర్వేలో ఎనిమిదో స్థానంలో నిలిచింది. సికింద్రాబాద్ డివిజన్‌లో సికింద్రాబాద్ తర్వాత రెండో స్టేషన్‌గా ప్రత్యేక గుర్తింపు పొందింది. రోజూ దాదాపు 600 ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్, దురంతో, రాజధాని, శతాబ్ది రైళ్లు పరుగులు తీస్తుంటాయి. ఆయా రైళ్లలో 25 వేల నుంచి 30 వేల మంది నిత్యం ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇన్ని ప్రత్యేకతలున్న స్టేషన్‌కు కొత్తవారెవరైనా వస్తే తెల్లమోహం వేయాల్సిందే.. స్టేషన్ ఆవరణలో ఏది ఎక్కడుందో సూచించే బోర్డులు లేవు. కనీస సమాచారం ఇచ్చే వారూ కరువు. వరంగల్ ప్రధాన ఆర్టీసీ బస్టాండు నుంచి వచ్చేవారి కోసం రెండు ప్రవేశమార్గాలు ఉన్నాయి. ఇందులో ఒకటి వృద్ధులు, వికలాంగుల కోసమే ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు. ఈ మార్గాల వద్ద కూడ బోర్డులు కనిపించవు. మరోవైపు రైల్వేస్టేషన్ వెనుక శివనగర్ నుంచి స్టేషన్‌లోకి ప్రవేశించేందుకు ఓ మార్గం ఉంది. ఇక్కడా అంతే. కొత్తగా స్టేషన్‌కు వచ్చేవారు టికెట్టు బుకింగ్ కేంద్రం ఎక్కడుందో అందర్నీ అడగాల్సి వస్తోంది. రిజర్వేషన్ కేంద్రం ఎక్కడుందో వెతుక్కోవాల్సిందే. రెండు ప్రవేశమార్గాలున్న స్టేషన్‌లోకి ప్రయాణికులు ప్రవేశించడానికి ముందే టికెట్టు రిజర్వేషన్, జనరల్ బుకింగ్ కౌంటర్, ఆర్పీఎఫ్, జీఆర్పీ స్టేషన్‌లతో పాటు, స్టేషన్ మేనేజర్, డిప్యూటీ ఎస్ఎస్ ఇలా అన్ని విభాగాల సమాచారం తెలిపే బోర్డులను ఏర్పాటుచేస్తే వెతుక్కోవాల్సిన అవసరం ఉండేది కాదని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి స్టేషన్‌లోకి ప్రవేశించే ముందే ఆవరణలో ఇలాంటి వివరాలతో సూచిక బోర్డులను ఏర్పాటుచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



సూచిక బోర్డులు లేని రైల్వేస్టేషన్ ముఖద్వారం



వికలాంగుల ప్రవేశమార్గంలోనూ లేమే..

హరివిల్లు విరిసే.. ప్రకృతి మురిసే..!



జంగిలిగొండ (మహబూబాబాద్ గ్రామీణం) న్యూస్‌టుడే: మహబూబాబాద్ మండలం జంగిలిగొండ గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం ఇంద్రధనస్సు విరిసింది. ఒకవైపు వర్షం.. మరోవైపు సూర్యుని ప్రతాపం కలిసి హరివిల్లు విరబూసింది. గ్రామ శివారు కావడంతో తాటిచెట్ల మధ్యలోంచి ఇంద్రధనస్సును చూడడానికి గ్రామస్థులు ఆసక్తి ప్రదర్శించారు.

నాగేంద్రునికి నీరాజనాలు

సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు



నాగేంద్రస్వామి ప్రతిమకు పూజలుచేస్తున్న అర్చకుడు



పుట్టలో పాలుపోసిన అనంతరం పూజలు చేస్తున్న భక్తులు

రంగశాయిపేట, న్యూస్‌టుడే: ఉర్సులోని నాగమయ్యస్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు ఆలయానికి పోటెత్తారు. శ్రావణమాసంలోని చివరి మంగళవారం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దర్శనం కోసం తరలివచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపూడి శ్రీరామ్‌శర్మ మంత్రోచ్చారణల మధ్య ఉదయం 4 గంటల నుంచే ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు ప్రారంభమయ్యాయి. మహిళలు భక్తిశ్రద్ధలతో తరలివచ్చి పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలోని రావిచెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేసిన అనంతరం నాగేంద్రస్వామి ప్రతిమలకు క్షీరాభిషేకాలు చేశారు. పసుపు, కుంకుమలతో పూజించారు.

ఉర్సు ఆసుపత్రి ప్రవేశద్వారంలో కొత్త గ్రిల్స్



ఆసుపత్రి ప్రవేశద్వారం వద్ద అమర్చిన కొత్త ఇనుప గ్రిల్స్

ఈనాడు కథనాలకు స్పందన

కరీమాబాద్, న్యూస్‌టుడే: ఉర్సులోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలోకి వైద్య సేవల కోసం ఇక సురక్షితంగా వెళ్లవచ్చు. తిరిగి ధైర్యంగా రావచ్చు. ఇన్నాళ్లూ ఆసుపత్రిలోకి వెళ్లే ప్రవేశమార్గం వద్ద ఉన్న ఇనుప గ్రిల్స్ దెబ్బతిని వాటి మీదుగా 108 అంబులెన్స్ సైతం రావడానికి, లోనికి వెళ్లడానికి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఈనెల 8వ తేదీన 'ఈనాడు' నగర పత్రిక 16వ పేజీలో 'ఆస్పత్రి నుంచి బయటికి వస్తే మళ్లీ లోనికి వెళ్లాల్సిందే...!' శీర్షికన కథనంగా ప్రచురించడంతో అధికారులు స్పందించారు. రెండు రోజుల క్రితం ఆసుపత్రి ప్రవేశద్వారంలో దెబ్బతిన్న గ్రిల్స్‌కు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేశారు. పాడైన ఇనుప రాడ్లను తొలగించి కొత్తవి వేశారు. దీంతో ఆస్పత్రికి ప్రసూతి సేవల కోసం వచ్చే మహిళలు, వారి బంధువులు, వైద్యులు, ఆస్పత్రి సిబ్బందితో పాటు 108 అంబులెన్స్ సులభంగా రాకపోకలు చేస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. 'ఈనాడు' కథనంతో ఇన్నాళ్లు వేధించిన సమస్య పరిష్కారమైందని వారు హర్షం వ్యక్తం చేశారు.